AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి


ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 232 చీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, శనివారం 04-10-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,



కమ్యూనిస్టుల కంచుకోటను కాంగ్రెస్ వశం చేసిన ఘనత ఆయనదే: మంత్రి అడ్లూరి



ఎన్సీఆర్బీ డేటా.. ఎల్లో మీడియా వక్రీకరణ: కైలే అనిల్

## రాష్ట్ర ప్రయోజనాలను పూర్తిగా గాలికొదిలేశారు

### ఏపీని ఈ రకంగా దెబ్బతీస్తుంటే ఎలా బాబూ?

రాష్ట్ర ప్రయోజనాల్ని గాలి కొదిలేశారంటూ చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆల్మట్టి డ్యాం ఎత్తును పెంచడానికి కర్ణాటక ప్రభుత్వం చకాచకా అడుగులేస్తుంటే, వారి కేబినెట్లో వారు ఎత్తు పెంచడానికి ఆమోదం తెలుపుకుంటే, కనీసం మీకు చీమకుట్టినట్టైనా లేదా అంటూ ఎక్స్ వేదికగా నిలదీశారు.

రాష్ట్రానికి సంబంధించిన హక్కులను కాపాడే ఉద్దేశం ఏ కోశానా మీలో కనిపించడంలేదు.



రాష్ట్ర ప్రయోజనాల్ని గాలి కొదిలేశారంటూ చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మిగతా 2లో

### దసరా రోజు పూలకించిన సీఎం రేవంత్ రెడ్డి సొంత గ్రామం



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత గ్రామం వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో జరిగిన దసరా ఉత్సవాలలో పాల్గొన్నారు.

గ్రామస్తులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి.. అన్ని విధాల అభివృద్ధి జరగాలి అని ఆకాంక్షించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత గ్రామం వంగూరు మిగతా 2లో

## పంటల నష్టాన్ని ప్రాథమిక అంచనా వేయండి

### అది భారత్‌కు అతిపెద్ద ముప్పు

భారీ వర్షాలు.. అధికారులకు మంత్రి ఆదేశాలివే

వ్యవసాయ, హార్టికల్చర్ ఉన్నతాధికారులతో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఒడిశా గోపాల్ పూర్ దగ్గర తీవ్ర వాయుగుండం పరిస్థితిపై అధికారులను మంత్రి అప్రమత్తం చేశారు.



వ్యవసాయ, హార్టికల్చర్ ఉన్నతాధికారులతో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఒడిశా గోపాల్ పూర్ దగ్గర మిగతా 2లో

## రూ.1,000 కోట్లు బకాయి, కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు నిర్వహించాలి



- కంటోన్మెంట్ నుంచి తెలంగాణ ప్రభుత్వానికి యూజర్ చార్జీల భాగం కింద దాదాపు రూ.1,000 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని కేంద్ర మంత్రికి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.
- ఈ మేరకు ఆయన రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్ కు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేశ్ సంతకాలతో కూడిన లేఖను హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ రాశారు.

కంటోన్మెంట్ నుంచి తెలంగాణ ప్రభుత్వానికి యూజర్ చార్జీల భాగం కింద మిగతా 2లో

హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అలయ్ బలయ్ కార్యక్రమం

ఈ కార్యక్రమానికి వివిధ రంగాల ప్రముఖులు హాజరయ్యారు.నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అలయ్ బలయ్ కార్యక్రమం ప్రారంభమైంది.

తెలంగాణ ఉద్యమ సమయంలో రాజకీయ నాయకుల మధ్య ఐక్యత కోసం బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని చేపట్టిన సంగతి తెలిసిందే.

ప్రతి ఏటా దసరా మరునాడు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు.మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ కట్టర్, కిషన్ రెడ్డి, అర్జున్ రామ్ మేఘ్వాల్, జయంతి చౌదరి, బండి సంజయ్, భూపతిరాజు శ్రీనివాస వర్మ, తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి.రమణ, బీజేపీ ఎంపీ లక్ష్మణ్, బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, సీపీఐ నేత నారాయణ, ప్రొఫెసర్ కోదండరామ్, మాజీ ఎంపీ వి.హనుమంతావు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, టాలీవుడు ప్రముఖ నటులు నాగార్జున, బ్రహ్మానందం తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

అలయ్ బలయ్ ఒక సంప్రదాయం మాత్రమే కాదని.. తెలంగాణ ఆత్మని ఈ కార్యక్రమం నిర్వాహకులు, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అభివర్ణించారు.

## అలయ్ బలయ్ సంప్రదాయం కాదు..

# తెలంగాణ ఆత్మ

### తెలుగు రాష్ట్రాల సీఎంలకు బండారు దత్తాత్రేయ పిలుపు

### ఇరువురు సమన్వయంతో ముందుకు సాగాలి : హర్యానా మాజీ గవర్నర్

### అభివృద్ధి విషయంలో ఒకరినొకరు ఆటంకం కలిగించుకోవద్దు

### ఎన్ని సమస్యలు వచ్చినా పరస్పరం పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లాలి

హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అలయ్ బలయ్ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి వివిధ రంగాల ప్రముఖులు హాజరయ్యారు. నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అలయ్ బలయ్ కార్యక్రమం ప్రారంభమైంది. హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు.మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మిగతా 2లో





### ఐ లవ్ మోడీ అనొచ్చు కానీ ఐ లవ్ మొహమ్మద్ అనకూడదా?


- దేశంలో ఐ లవ్ మోడీ అని చెప్పడం ఆమోదోగ్యమే కానీ ఐ లవ్ మొహమ్మద్ అని చెబితే అభ్యంతరాలు వ్యక్తం అవుతాయని ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు.
- ఈ దేశం ఎక్కడికి వెళుతోందని ప్రశ్నించారు. యూపీలోని బరేలీలో ఐ లవ్ మొహమ్మద్ పోస్టర్లపై నిరసనల నేపథ్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన ఓ సభలో ఓవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు.

దేశంలో ఐ లవ్ మోడీ అని చెప్పడం ఆమోదోగ్యమే కానీ ఐ లవ్ మొహమ్మద్ అని చెబితే అభ్యంతరాలు వ్యక్తం అవుతాయని ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు.ఈ దేశం ఎక్కడికి వెళుతోందని ప్రశ్నించారు. యూపీలోని బరేలీలో ఐ లవ్ మొహమ్మద్ పోస్టర్లపై మిగతా 2లో

ఏపీ

### 'భారత్ అలాంటి దేశమేం కాదు.. అది అమెరికాకే ప్రమాదం'

వాణిజ్యం విషయంలో ట్రంప్ ప్రభుత్వ ఒత్తిళ్లపై భారత్ ఏనాటికీ తలవంచబోదని అన్నారు.



భారత్‌తో రష్యా సంబంధాలపై ఆ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. వాణిజ్యం విషయంలో ట్రంప్ ప్రభుత్వ ఒత్తిళ్లపై భారత్ ఏనాటికీ తలవంచబోదని అన్నారు.ఈ క్రమంలో అమెరికాపై తీవ్ర విమర్శలు గుప్పిస్తూనే.. భారతదేశం ఎప్పటికీ అవమానాన్ని మిగతా 2లో

### గాజాపై ఇజ్రాయెల్ దాడులు.. 57 మంది మృతి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన పీస్ డీల్‌కు హమాస్ ఇంకా అంగీకరించకపోవడంతో గాజా పట్టణంలో ఇజ్రాయెల్ సైనిక చర్యలు మరింత ఉధృతమయ్యాయి.



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన పీస్ డీల్‌కు హమాస్ ఇంకా అంగీకరించకపోవడంతో గాజా పట్టణంలో ఇజ్రాయెల్ సైనిక చర్యలు మరింత ఉధృతమయ్యాయి.గత కొద్ది రోజులుగా గాజా ప్రాంతంలో మిగతా 2లో

### ప్రపంచ దేశాలకు భారత్ దారిచూపుతోంది: బిల్ గేట్స్

భారత్‌పై ప్రశంసల వర్షం కురిపించిన బిల్ గేట్స్

ఆవిష్కరణల రంగంలో ఇండియా ఓ గ్లోబల్ లీడర్ అని కితాబు

'వికసిత భారత్ 2047' లక్ష్యానికి మద్దతుగా ప్రకటన



మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు, ప్రపంచ కుబేరుల్లో ఒకరైన బిల్ గేట్స్ భారత్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. ఆవిష్కరణల రంగంలో భారత్ ఒక ప్రపంచ స్థాయి నాయకుడిగా నిలుస్తోందని, మిగతా 2లో

## ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంగా ప్రధాని మోదీ కార్యక్రమాలు



- ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వ్యాఖ్యానించారు.
- భారతదేశం అనేక విదేశీ సవాళ్లని ఎదుర్కొంటున్నా.. మోదీ ప్రభుత్వం జీఎస్టీని తగ్గించిందని ఉద్ఘాటించారు.

ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని మిగతా 2లో

స్వదేశీ కొనుగోళ్లు నినాదంగా కాదు, ఉద్యమంలా సాగాలని ఉద్ఘాటన

భారతీయ ఉత్పత్తులు గ్లోబల్ బ్రాండ్లుగా మారాలని ఆకాంక్ష

ప్రపంచాన్ని యాచించే దశను భారత్ దాటిందని, ఇకపై ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

స్వదేశీ ఉత్పత్తుల వినియోగం కేవలం ఒక నినాదంగా మిగిలిపోకూడదని, అదొక మహోద్యమంగా మారినప్పుడే దేశం ఆర్థికంగా అగ్రస్థానానికి చేరుకుంటుందని ఆయన స్పష్టం చేశారు.

చేతివృత్తుల కళాకారులు తయారు చేసిన ఉత్పత్తులు, ఆర్గానిక్ వస్తువులను ఆసక్తిగా పరిశీలించారు.

'బీ ఇండియన్, బై ఇండియన్' (భారతీయుడిగా ఉండు, భారతీయ వస్తువులనే కొనుగోలు చేయి) అనే నినాదం ప్రతి ఒక్కరిలో రావాలి.

మన ఉత్పత్తులను మనమే వినియోగించుకుంటే, డిమాండ్ పెరిగి ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది" అని అన్నారు.

### భారతదేశమే అతిపెద్ద మార్కెట్...

# శాసించే స్థాయికి రావాలి


### విజయవాడలో ఖాదీ సంతను ప్రారంభించిన సీఎం చంద్రబాబు

### యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి భారత్ ఎదగాలి

### 2047 నాటికి ఆర్థికంగా అగ్రస్థానం మనదే ధీమా

ప్రపంచాన్ని యాచించే దశను భారత్ దాటిందని, ఇకపై ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. స్వదేశీ ఉత్పత్తుల వినియోగం కేవలం ఒక నినాదంగా మిగతా 2లో

"భారతదేశానికి ఉన్న అతిపెద్ద బలం, సంపద మన జనాభాయే. ప్రపంచంలోనే అతిపెద్ద మార్కెట్ మన దేశమే. 'బీ ఇండియన్, బై ఇండియన్' (భారతీయుడిగా ఉండు, భారతీయ వస్తువులనే కొనుగోలు చేయి) అనే నినాదం ప్రతి ఒక్కరిలో రావాలి.



### ఆల్మట్టి ఎత్తు పెంచుతుంటే ఎందుకు అడ్డుకోవడం లేదు



- కర్ణాటక ప్రభుత్వం మరోసారి ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచడానికి సిద్ధమవుతుంటే.. సీఎం చంద్రబాబు కనీసం నోరెత్తకపోవడం దారుణమని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.
- గతంలో 1995లో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే ఇదే ఆల్మట్టి ఎత్తు పెంచడంతో రాయలసీమకు అన్యాయం జరిగ్గా.. మరలా మరోసారి ఎత్తు పెంచాలన్న నిర్ణయంతో రాయలసీమతో పాటు పల్నాడు, ఒంగోలు వంటి ప్రాంతాలు ఏడారిగా మారడం ఖాయమని హెచ్చరించారు. మిగతా 2లో

# నాతవరం నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవం

ముఖ్య అతిథులు

స్పీకర్ అయ్యన్న హెూం మంత్రి అనిత ఎంపీ సీఎం రమేష్



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 03 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవం అక్టోబర్ 4 శనివారం జరుపుటకు నిర్ణయించుకున్నందున ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్న ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు రాష్ట్ర హెూం శాఖ మాత్యులు వంగలపూడి అనిత అనకాపల్లి జిల్లా ఎంపీ సీఎం రమేష్ విచ్చేయుచున్నారు పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవం అనంతరం మధ్యాహ్నం మూడు గంటలకు నాతవరం మండలం మర్రిపాలెం గ్రామంలో గల కస్తూరిబాయ్ పాఠశాల లో బాలికలకు స్కూల్ బల్లలు నర్సీపట్నం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ టిడిపి సీనియర్ నాయకులు వెలగా వెంకటకృష్ణారావు తన సొంత నిధులతో ఏర్పాటు చేసినందున వాటిని ప్రారంభించుటకు మన అతిథులు విచ్చేయుచున్నారు కావున మండలంలో గల తెలుగుదేశం పార్టీ భారతీయ జనతా పార్టీ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని తెలుగుదేశం పార్టీ నాతవరం మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ కోరారు

# గౌరమ్మ దుబ్బు ని తీసిన నాతవరంలో



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 03 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో గురువారం గౌరమ్మ దుబ్బును గ్రామ ప్రజలు భక్తులు కలిసి ముహూర్తం ప్రకారం తీయడం జరిగింది ప్రతి ఏడాది తీసే విధంగా ఇప్పుడు గౌరమ్మ దుబ్బును తీయడం జరిగిందని ఈ కార్యక్రమం గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు సహాయ సహకారములతో జరిగిందని అన్నారు

# చెంచు గిరిజన యువతను ఆదుకుంటాం. ఎఫ్ డి ఓ విజయ్ కుమార్



**నంద్యాల శ్రీశైలం అక్టోబర్ 03 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల లో ఎఫ్ డి ఓ ఆఫీస్ నందు కొమరం భీం ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు ఆశీర్వాదం చెవుల మల్లికార్జున. ఫీల్ డైరెక్టర్. ఎఫ్ డి ఓ. బి విజయకుమార్. సన్మానించి ఆయన్ను కలిసి వినతిపత్రం ఇచ్చి ఆయనతో మాట్లాడుతూ. ఎర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలో నక్కంటి చెంచు గిరిజన యువతకు. గంగారం బేసుక్యాంపులో ఉద్యోగ అవకాశాలు ఉపాధి కల్పించాలని. చాలామంది చెంచు గిరిజనులు చదువుకున్నామని. మాకు ఎటువంటి ఉపాధి లేదని. ఆయనకు వివరించగా స్పందించిన ఆయన. వారి బాగోగులు చెంచు గిరిజన యువతను ఆయన అడిగి తెలుసుకున్నారు. చెంచు గిరిజన గూడెంలలో నివసిస్తున్న చెంచులందరికీ ఫారెస్ట్ పరిధిలో ఉన్నటువంటి గూడెం సమస్యలను. మాకు ఉన్న పరిధిలో అభివృద్ధి చేస్తామని యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు చేపడతామని సంబంధించి అధికారులతోమాట్లాడి మీకు న్యాయం చేసేలా చూస్తానని వారికి తెలపగా చెంచు గిరిజనులు ఆయనకుకృతజ్ఞత తెలియజేశారు ఆయన కలిసిన వారిలో గంసాని.వీరయ్య.చెవుల వీరయ్య చెవులో పోతయ్య చెవుల అంజయ్య.కుడుముల టీటీడీఏ ప్రెసిడెంట్ చిన్నోడు చెవుల పోతయ్య ఈ డి సిప్రెసిడెంట్ చెంచు గిరిజన యువత పాల్గొన్నారు

# కులిపోయిన పాఠశాల భవనం



**జి.మాడుగుల, అక్టోబర్ 03 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల మండలం పాలమమిడి గ్రామపంచాయతీ, వన బంగిపాడు, గ్రామంలో గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురవడం వల్ల వన బంగిపాడు గ్రామంలో ఉన్నటువంటి, జిపిఎస్ పాఠశాల భవనం గురువారం రాత్రి కురిసిన వర్షాల కారణంగా కూలిపోయింది. పాఠశాల భవనం కూలిపోయిన వెంటనే, స్థానిక సర్పంచ్ కు సమాచారం ఇవ్వడంతో ఆయన సర్దర్శించి పాఠశాల భవనాన్ని పరిశీలించారు. కూలిపోయిన పాఠశాల భవనం విషయం అధికారుల దృష్టికి తెలియజేస్తానని చెప్పారు ఈ పాఠశాల భవనం శిథిల వ్యవస్థ లో ఉన్నట్టు , చాలాసార్లు గౌరవ జిల్లా కలెక్టర్ కు, గౌరవ ఐటిడిఏ ప్రాజెక్టర్ అధికారి కి పిర్యాదు చేశామని,అధికారులు ఇప్పుడు దాకా మంజూరు చేయడం లేదని ఈసారైనా అధికారులు దృష్టి పెట్టి ఈ పాఠశాలల్లో చదువుతున్నటువంటి 37 మంది విద్యార్థులకు చదువు కునె అవకాశం కల్పించాలని సర్పంచ్ రామకృష్ణ డిమాండ్ చేశారు

# ఏజెన్సీ చట్టాల ఉల్లంఘనపై ఆదివాసుల ఆవేదన బొడ్డు చందర్రావుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్



**రంపచోడవరంనియోజకవర్గం, అక్టోబర్ 03 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక, కుసుమనపల్లి ఏజెన్సీ ప్రాంతాల్లో నాన్ ట్రైబల్స్ అక్రమ భూకబ్జాలు, జమాయిల్ సాగు, వడ్డీ వ్యాపారం వంటి అన్యాయాలపై ఆదివాసి సంక్షేమ పరిషత్ ఘోరంగా మండిపడింది. కుసుమనపల్లి గ్రామంలో సర్పంచ్ మోసం రాజులు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఈ అంశంపై విస్తృత చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ, ఎటపాక మండలం నందిగామ గ్రామానికి చెందిన నాన్ ట్రైబల్ బొడ్డు చందర్రావు ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కుతూ వేల ఎకరాల్లో జమాయిల్ సాగు చేస్తున్నాడని ఆరోపించారు. ఆదివాసులకు సరైన పంట డబ్బులు ఇవ్వకుండా మోసం చేస్తూ, ఎవరు వ్యతిరేకిస్తే వారి మీదే పోలీస్ కేసులు పెట్టిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఎర్రబోరు, వినాయకపురం, నల్లకుంట, విస్సాపురం, గర్భకుంట, కుసుమనపల్లి వంటి అనేక గ్రామాల్లో ఈ అక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఒక బొడ్డు చందర్రావు మాత్రమే కాకుండా, ఏజెన్సీ ప్రాంతమంతా నాన్ ట్రైబల్స్ వేలాది ఎకరాల్లో అక్రమ సాగులు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. “1/70 చట్టం ప్రకారం గిరిజనేతరులు ఆదివాసి భూముల్లో లేదా ప్రభుత్వ భూముల్లో వ్యవసాయం చేసే హక్కు లేదు. అయినా చట్టం ఉల్లంఘన చేస్తూ నాన్ ట్రైబల్స్ అమాయక ఆదివాసులను అప్పులపాలుచేసి వడ్డీ వ్యాపారం చేస్తున్నారు. వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం, ఏజెన్సీ వడ్డీ నిరోధక చట్టం కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలి” అని కుంజా శ్రీను డిమాండ్ చేశారు.

**నాన్ ట్రైబల్స్ రక్షణ.. ఆదివాసి చట్టాల అమలు?**

చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు ఆఫీసర్ కం సబ్ కలెక్టర్ ఇటీవల నాన్ ట్రైబల్ భూముల రక్షణపై ఉత్తర్వులు జారీ చేయడంపై ఆయన తీవ్రంగా ప్రశ్నించారు. “ఆదివాసి భూములను రక్షించాల్సిన అధికారులు, నాన్ ట్రైబల్స్ ఆక్రమించుకున్న భూములను కాపాడుతున్నారు. ఇది సిగ్గుచేటు. పోలవరం పరిహారం పొందిన 90% భూములు వాస్తవానికి ప్రభుత్వ ఆదివాసి భూములే. తప్పుడు పట్టాలతో పరిహారం పొందారు. ఈ అక్రమాలను అరికట్టకపోతే, ఆదివాసుల హక్కులు ఎప్పటికీ కాపాడబడవు” అని ఆయన మండిపడ్డారు. కార్యక్రమంలో ఆదివాసి సర్పంచులు మోసం రాజులు, పంద కామేశ్వరరావుతో పాటు మోసం కన్నయ్య, కోర్స అన్నపూర్ణ, ఇర్ప సోమరాజు, నాగయ్య, రాజమ్మ, సున్నం నర్సింగరావు, సత్యమ్మ, సీతారత్నం తదితరులు పాల్గొన్నారు. కుంజా శ్రీను, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆదివాసి సంక్షేమ పరిషత్

# బడుగువానిలంకలో మళ్లీ మొదలైన నదీ కోత.





**ఆలమూరు,అక్టోబర్ 3(అఖండ భూమి న్యూస్):**ఎప్పుడు వరదలు వచ్చినా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం బడుగువానిలంక గ్రామం పైనే ప్రధానంగా ప్రభావం చూపుతుంది. ఇక్కడ శ్రేష్టమైన లంక భూములు నదీ గర్భంలో కలిసిపోతుంటాయి. ఇప్పటివరకు అలా నదిలో కొట్టుకుపోయిన భూములు ఈ ఒక్క గ్రామంలోనే సుమారు 800 ఎకరాలు ఉన్నాయంటే ఆశ్చర్యం కలగక మానదు. అయితే వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 2006లో ఈ గ్రామంలో నదీకోత అధికంగా ఉండే చోట గ్రోయన్స్(నీటి వేగాన్ని అడ్డుకునేది),రివిట్మెంట్ నిర్మించారు. అప్పటినుంచి ఆ ప్రాంతంలో నది కోత తగ్గింది. అయితే ఈ రివిట్మెంటు లేని ప్రాంతాల్లో కోతకు గురవుతుంది.దీంతో రెండేళ్ళ క్రితం రిలయన్స్ గ్యాస్ పైపు లైన్ సంస్థ వారు సుమారు రూ 42 కోట్లతో మరి కొంతమేర రివిట్మెంట్ పనులు చేపట్టారు. అయితే గత మూడు రోజులుగా ఈ కొత్త పాత రివెట్మెంట్ల మధ్యన కోత మొదలైంది. పాత రెవిట్మెంట్ కు గండిపడి పొలాల్లోకి చొచ్చుకు పోతుంది. బర్మా సొసైటీ(రెడ్ల లంక) కు చెందిన రెండు చోట్ల ఇప్పుడు నదీ కోత విపరీతంగా ఉంది. కేవలం ఈ మూడు రోజుల వ్యవధిలోనే అరటి,దొండ, గులాబీ వంటి పంటలతో ఉన్న ఈ భూములు కళ్ళముందే కొట్టిపోతుంటే రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇదిలా కొనసాగితే లంక భూములు తర్వాత జిరాయితీ భూములతో పాటు బడుగువానిలంక గ్రామానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. అందుకనే వరద తగ్గుముఖం పట్టిన తర్వాత ఈ ప్రదేశంలో మళ్లీ రివిట్మెంట్ పనులు చేపట్టాలని రైతులు,గ్రామస్థులు కోరుతున్నారు. ఈ ఏడాది అక్టోబర్ మొదటివారంలో కూడా వరదలు కొనసాగడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఎందుకంటే జూలైలో ప్రారంభమయ్యే వరద నీరు సెప్టెంబర్ మూడో వారానికి పూర్తిగా తగ్గుముఖంపడుతుంది. ఒక్కొక్క సందర్భంలో నీరు తెల్లబడిపోవడం కూడా జరుగుతుంది. కాని ఈ ఏడాది మూడవ ప్రమాద స్థాయికి వరద నీరు చేరుకోలేదు కాని ఒకటి,రెండు ప్రమాద హెచ్చరికల స్థాయిలోనే రోజులు తరబడి ఉండిపోయింది.శుక్రవారం కూడా ధవళేశ్వరం బ్యారేజి వద్ద 11.50 అడుగుల నీటిమట్టం ఉంది. తొమ్మిది లక్షల 41 వెల 775 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి వదిలి పెట్టారు.ఈ ఏడాది సరాసరిన రోజుకు ఎనిమిది లక్షల క్యూసెక్కుల నీటిని ఆగష్టు మూడవ వారం నుండి ఇప్పటి వరకూ సముద్రంలోకి వదిలిపెడుతూనే ఉన్నారు. ఇలా ఇన్ని రోజులు పాటు నిండు గోదావరి ప్రవహించిన సందర్భాలు చాలా అరుదుగా ఉన్నాయని చెప్పవచ్చు.అందుకనే ఈ రివెట్మింట్ వద్ద ఊబ ఏర్పడి గండి కొట్టేసి ఉంటుందని రైతులు వాపోతున్నారు.

# జగ్గంపేట మంచినీటి చెరువులో హంసవాహనంపై కనకదుర్గ అమ్మవారి విహారం దసరా నవరాత్రి ఉత్సవాల్లో భక్తి శ్రద్ధల సందడి

**గోకవరం, అక్టోబర్ 03 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా, జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట పద్మనాభనగర్ చెరువుగట్టు వద్ద వెలసి ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం మంచినీటి చెరువులో హంసవాహనంపై అమ్మవారి విహారం ఘనంగా జరిగింది. మిరుమిట్లు గొలిపే విద్యుత్ దీప కాంతులు, ఆకాశాన్ని అలరించిన బాణాసంచా కాల్పులు, పుష్పాలతో అలంకరించిన వాహన మండపం %-% ఈ సమస్తం భక్తులను ఆధ్యాత్మిక మయంగా ముంచెత్తింది. చెరువు మధ్యలో హంసవాహనంపై విహరించిన అమ్మవారిని దర్శించుకోవడానికి వేలాది మంది భక్తులు తరలివచ్చారు.

**హంసవాహనం పైకి తీసుకువెళ్లిన ప్రముఖులు**

ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ స్వయంగా అమ్మవారిని హంస వాహనంపైకి తీసుకువెళ్లారు. అలాగే మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు విజయ దంపతులు పీట్లపై



కూర్చుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని హంసవాహనంలో విహరింప చేశారు.

**అమ్మవారి మహిమపై విశ్వాసం**

ఈ సందర్భంగా మణిబాబు మాట్లాడుతూ ‘ఎంతో మహిమగల, కోరిన కోర్కెలు నెరవేర్చే కల్పవల్లి అమ్మవారి దసరా ఉత్సవాలను ఆలయ కమిటీ సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలతో వేలాది మంది భక్తులు దర్శించుకుంటున్నారు. ఈరోజు మా దంపతులకు అమ్మవారిని పూజించే అవకాశం రావడం మా అదృష్టం” అని తెలిపారు.



**భక్తి, వైభవం కలిసిన వేడుకలు**

ఈ దివ్య ఘట్టంలో ఎస్.వి.ఎస్. అప్పలరాజు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, వేములకొండ జోగారావు, పీల మహేష్, నండ్ల చిరంజీవి, ఆలయ కమిటీ సభ్యులు సంగిరెడ్డి రమేష్, పద్మనాభనగర్ యూత్ సభ్యులు పాల్గొని ఉత్సవాలకు వైభవం చేకూర్చారు.

# జీఎస్టీ తగ్గింపుతో రైతులకు లాభం కుటుంబాలకు ఆదా : జగ్గంపేటలో ‘సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్’ అవగాహన ర్యాలీ



**గోకవరం, అక్టోబర్ 03 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా, జగ్గంపేట నియోజకవర్గం వ్యవసాయ రంగానికి ఊతమిచ్చే విధంగా కేంద్ర% రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న జీఎస్టీ తగ్గింపు నిర్ణయం రైతాంగానికి నిజమైన వరమని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అభివర్ణించారు. జగ్గంపేట వ్యవసాయ సహాయ సంచాలకుల కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన లి“సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీ”లిను ఎమ్మెల్యే నెహ్రూ ఘనంగా ప్రారంభించారు. ముందుగా వ్యవసాయ కార్యాలయానికి చేరుకున్న ఆయనకు అధికారులు, రైతులు ఉత్సాహభరిత స్వాగతం పలికారు. అనంతరం ట్రాక్టర్లు, విత్తనాలు, ఎరువులు, మోటర్ స్ప్రేర్స్, స్ప్రేయర్లు వంటి పరికరాలతో ఏర్పాటు చేసిన వ్యవసాయ పరికరాల ప్రదర్శనను ఆయన పరిశీలించారు.



**రైతులకు నూతన సాంకేతిక పరికరాల అందజేత**

తాళ్లూరు గ్రామానికి చెందిన రైతు సమూహానికి సబ్సిడీ ద్వారా మంజూరైన డ్రోన్ను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. అలాగే స్వయంగా ట్రాక్టర్ నడిపి ర్యాలీని ప్రారంభించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ర్యాలీ వ్యవసాయ కార్యాలయం నుండి జ్యోతుల కాలనీ వరకు సాగి, రైతాంగం ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచింది.

**జీఎస్టీ తగ్గింపుతో రైతాంగానికి లాభం**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ “జీఎస్టీ తగ్గింపు రైతులకు, ప్రజలకు నేరుగా లాభం చేకూర్చింది. 18% మరియు 12% స్లాబులను 5% కు తగ్గించడం వల్ల వ్యవసాయ పరికరాలు, యంత్రాల ధరలు గణనీయంగా తగ్గాయి. పాల ఉత్పత్తులు వంటి కొన్ని వస్తువులను జీరో శాతం జీఎస్టీ పరిధిలోకి తీసుకురావడం



రైతులకు తోడ్పాటు కల్పిస్తుంది. ఈ నిర్ణయాలతో కుటుంబాలకు ఆదా, రైతులకు లాభం స్పష్టంగా కనబడుతోంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి అండగా నిలుస్తున్నాయి” అని ఆయన అన్నారు.

విస్తృతంగా హాజరైన అధికారులు, రైతులు

కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, జీను మణిబాబు, అత్తులూరి నాగబాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, పైడిపాల సూరిబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, పీలా మహేష్, గరిమెళ్ల శ్రీనివాస్, వ్యవసాయ అధికారి నరసింహం, ఉద్యాన అధికారి శ్రీవల్లి, ఎండిఓ, ఎమ్మార్వో, ఏఈఓలు, గ్రామ వ్యవసాయ%-%ఉద్యాన సహాయకులు, పంచాయతీ కార్యదర్శి శివ, రెండు మండలాల రైతులు, ఎరువుల డీలర్లు, ట్రాక్టర్ మరియు స్ప్రేయర్ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో నాన్ ట్రైబల్ అక్రమ కట్టడాలు వెంటనే కూల్చాలి అమలుకాని చట్టాలపై ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆగ్రహం

**రంపచోడవరంనియోజకవర్గం,అక్టోబర్ 03 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతాల్లో నాన్ ట్రైబల్స్ నిర్మించిన అక్రమ కట్టడాలు తొలగించకపోతే, ఆదివాసి సంక్షేమ పరిషత్ చేపట్టిన ఉద్యమం ఆగదని రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంతల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. శుక్రవారం పాడేరు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్‌లో, అలాగే ఐటిడిఏ కార్యాలయంలో వినతిపత్రాలు సమర్పించిన ఆయన మాట్లాడుతూ %- “1/70 చట్టం, ల్యాండ్ ఎంక్రోచ్‌మెంట్ చట్టం 1905, గౌరవ సుప్రీంకోర్టు జి.ఓ 188, అలాగే ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పిల్ 47/2025 ఉత్తర్వులు ఉన్నప్పటికీ, అధికారులు వాటిని పట్టించుకోవడం లేదు. అక్రమ కట్టడాలు తొలగించమని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా, రెవెన్యూ, పంచాయతీ, ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు” అని ఆయన మండిపడ్డారు.

**అధికారుల నిర్లక్ష్యం, చట్టాల అవమానం**

ఏజెన్సీ చట్టాలు అమలుకావడంలో అధికారుల అలసత్వం కారణంగా నాన్ ట్రైబల్స్ కి లాభం చేకూరుతోందని ఆయన విమర్శించారు. రెవెన్యూ, పంచాయతీ అధికారులు కేవలం






నోటీసులు ఇచ్చి వదిలేస్తున్నారని, అక్రమ కట్టడాలను కూల్చే చర్యల్లో మాత్రం విఫలమవుతున్నారని ఆరోపించారు. “చట్టాలను రక్షించాల్సిన వారే ముడుపులకు లోనై ఏజెన్సీ భూములను నాన్ ట్రైబల్స్ కి అడ్డుగోడలా మారుస్తున్నారు” అని వంతల నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు.

**ఏజెన్సీ భవిష్యత్తుపై ఆందోళన**

అమలుకాని చట్టాల వల్ల మైదాన ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో నాన్ ట్రైబల్స్ ఏజెన్సీ ప్రాంతాల్లోకి వచ్చి వ్యాపార కేంద్రాలు నెలకొల్పుతున్నారని, ఇది ఆదివాసుల హక్కులను, జీవన విధానాన్ని





పూర్తిగా దెబ్బతీస్తోందని ఆయన హెచ్చరించారు. “పాడేరు, రంపచోడవరం, చింతూరు ఐటిడిఏ పరిధిలో అధికారులు నిర్లక్ష్యం వదిలి చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు తప్పవు” అని ఆయన ప్రకటించారు.

**తక్షణ చర్యల డిమాండ్**

నాన్ ట్రైబల్ అక్రమ కట్టడాలు కూల్చే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేసిన వంతల నాగేశ్వరరావు, చట్టాలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చూపుతున్న రెవెన్యూ, పంచాయతీ, ఆర్ అండ్ బి అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు సోమేల చంద్రబాబు, సోమేల బాలరాజు, కిల్లో రాజారావు తదితరులు పాల్గొన్నారు. వంతల నాగేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆదివాసి సంక్షేమ పరిషత్

# ఘనంగా చెముడులంక శ్రీ విజయ దుర్గ చంటిబిడ్డల తల్లి అమ్మవారి బోనాల ఊరేగింపు.





**ఆలమూరు, అక్టోబర్ 3(అఖండ భూమి న్యూస్):**ఆలమూరు మండలం చెముడులంక గ్రామంలోని శ్రీ విజయ దుర్గ చంటి బిడ్డల తల్లి అమ్మవారికి మహిళలు తమ మొక్కులు నేపథ్యంలో విజయదశమి వేడుకలలో భాగంగా గురువారం గ్రామ ఊరేగింపు అనంతరం భారీ సంఖ్యలో బోనాలు సమర్పించుకున్నారు. అలాగే పీఠకంలో భవానీలకు మధ్యాహ్నం భిక్షతో పాటుగా ఊరేగింపులో పాల్గొన్న మహిళలందరికీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భోజన ఏర్పాట్లు చేశారు.దసరా వేడుకలు మొదలుకొని అమ్మవారికి పానకం కావిళ్ళు ఈ ఏడాది అధిక సంఖ్యలో భక్తులు సమర్పించుకున్నారు. అలాగే ఇందులో పలువురు దాతలుగా మారి భవానీలకు భిక్ష ఏర్పాటు చేశారు. చెముడులంకలో భవానీ మాలదారులు సుమారు 500 మంది వరకు ఉన్నారు.చంటి బిడ్డల తల్లి అమ్మవారి పీఠం వద్ద తమ్మన వెంకటేశ్వరరావు( పండు గురు భవాని) ఆధ్వర్యంలో తమ్మన వెంకన్న, పాలూరి చిరంజీవి, అన్నందేవుల కిట్టయ్య తదితరుల పర్యవేక్షణలో వారందరికీ ప్రత్యేక ఏర్పాట్లు చేసి, అత్యంత వైభవంగా వేడుకలు నిర్వహించారు. అలాగే బోనాల ప్రారంభ వేడుకలకు ముఖ్య అతిథులుగా చొప్పెల్ల కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ నాగిరెడ్డి వెంకటేశ్వరరావు(బాసు), నేత అడబాల వీర్రాజు, తదితరులు హాజరయ్యారు. ఇందులో పలు సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముఖ్యంగా కేరళ వాయిద్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం కళాకారులను కమిటీ ప్రత్యేకంగా అభినందించి, సత్కరించింది.

# డాక్టర్ చల్లా ఆధ్వర్యంలో ఆలమూరులో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు.







**ఆలమూరు, అక్టోబర్ 3(అఖండ భూమి న్యూస్):** అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం మండల కేంద్రమైన ఆలమూరు గ్రామం లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో గురువారం మహాత్మా గాంధీజీ 156 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మెయిన్ రోడ్డులోని స్థానిక బస్టాండ్ వద్ద గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి అయన సేవలను స్మరించుకొని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చల్లా మాట్లాడుతూ గాంధీజీని సత్యం, సామరస్యం, సమానత్వానికి ప్రతీకలుగా కొనియాడుతూ, ఆయన ఆలోచనలు ప్రపంచ మానవాళికి ఇప్పటికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. గాంధీజీ జీవితం, త్యాగాలు, అహింసా సిద్ధాంతంపై విలువైన ఉపన్యాసాలు అనేకమందికి ఆదర్శం అన్నారు .బాపూజీ కష్టనష్టాలను తట్టుకొని స్వాతంత్ర్యాన్ని దేశం సాధించేందుకు చేసిన పోరాటం చరిత్రపుటల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని చల్లా గుర్తు చేశారు. ఆయన చూపిన మార్గాన్ని అనుసరించినప్పుడే సమాజంలో నిజమైన శాంతి, సమానత్వం నెలకొంటుందని వివరించారు. గాంధీజీని అనుసరించడం కేవలం జయంతి వేడుకలకు వరకు పరిమితం కాకుండా ప్రతిదినచర్యలోనూ ప్రతిబింబించాలని నొక్కిచెప్పారు. ఆయన ఆదర్శాలు ఈనాటి యువతకు మార్గదర్శకంగా ఉంటాయని, వ్యక్తిగతంగా నడుచుకునే తీరు నుంచే సమాజం పునర్నిర్మాణం సాధ్యమని ప్రస్తావించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి పారిశుధ్య కార్మికులకు,రిక్షా కార్మికులకు,దివ్యాంగులకు, పేదలకు రూ. 50 వేలు విలువ గల బట్టలు పంచి, అక్కడనుండి ర్యాలీగా బయలుదేరి ఆలమూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంచారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ వాసంశెట్టి దుర్గ భవానిసాయిబాబా,ఉపసర్పంచ్ చల్లా లక్ష్మిభూషణం,రామానుజుల శేషగిరిరావు, చల్లా నానాజీ, శిరిగినీడి పట్టాభి, శ్రీపతి సూర్యనారాయణ,ఎలుగుబంటి బూరయ్య,ఎలుగుబంటి సాయిబాబా,శ్రీపతి వీర్రాజు,గంటా వీర్రాజు,గొర్రిపూడి పెదకాపు,తిరణం ఉమ, తాకాసి తాతరావు,నార్గాని సెంథిల్ కుమార్,లంకే వెంకటరెడ్డి, ఎరుకొండ గణేష్,నార్గాని వీరబాబు,పేరాబత్తుల భాస్కర రావు, చల్లా వెంకటేశ్వరరావు, చల్లా సూరిబాబు, చల్లా సత్తిబాబు, తమ్మిరెడ్డి సాయి, గంధం చంద్రం, చల్లా ఫాలోయర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానంస్వామిఅమ్మఊయలసేవ







**శ్రీశైలం అక్టోబర్ 03 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణం కోసం దేవస్థానం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవను నిర్వహించనున్నది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది. ఊయలసేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి.. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.

# నగర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి

- నివాళులర్పించిన అనంతరం పార్టీ కార్యాలయం ప్రారంభించిన బాలేపల్లి





**రాజమహేంద్రవరం అక్టోబర్ 03 (అఖండ భూమి న్యూస్):** జాతిపిత గా పిలుచుకునే మహాత్మా గాంధీ నిత్య స్మరణీయులని బాలేపల్లి మురళీధర్ అన్నారు. మహాత్మా గాంధీ 156వ జయంతి సందర్భంగా ఈరోజు ఉదయం రాజమహేంద్రవరం నగర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక కంబాల చెరువు సెంటర్ వద్దనున్న గాంధీ విగ్రహానికి పార్టీ నగర అధ్యక్షులు బాలేపల్లి మురళీధర్ పూలమాలలు వేసి కాంగ్రెస్ నాయకులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలేపల్లి మురళీధర్ మాట్లాడుతూ గాంధీజీ తన కుటుంబాన్ని కూడా వదులుకొని సత్యాన్ని శక్తిగా, అహింసను ఆయుధంగా చేసుకొని పోరాటం చేసి దేశానికి స్వాతంత్రాన్ని సాధించి పెట్టారన్నారు. ఆయన త్యాగాన్ని స్మరించుకుంటూ ఆయన చూపిన అహింసా మార్గాన్ని ప్రజలంతా ఎల్లవేళలా అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు బాలేపల్లి మురళీధర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించుకొని దేశం కోసం గాంధీజీ చేసిన ఉద్యమాలను స్మరించుకోవడం గొప్పగా భావిస్తున్నామన్నారు. అధికార ప్రతినిధి కొవ్వూరి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ స్వతంత్రానికి పాటుపడిన గాంధీజీని మతతత్వ పార్టీలు ఆయన్ని వ్యతిరేకిస్తూ చులకన చేసి చూపించడం బాధాకరమన్నారు. దీన్ని మనం అంతా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. మహిళా నగర అధ్యక్షురాలు చామర్తి లీలావతి, పీసీసీ సభ్యులు చింతాడ వెంకటేశ్వరరావు, బీసీ సెల్ కన్వీనర్ సత్యనారాయణ, బండారు వెంకన్న, పట్నాల శ్రీనివాస్, బర్రె సుబ్రహ్మణ్యం, మండా రాజు తదితర నాయకులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. అనంతరం స్థానిక కృష్ణా నగర్ లో పూజా కార్యక్రమం నిర్వహించిన రాజమండ్రి నగర కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి, మిఠాయిలు పంచారు.

# స్వర్ణాంధ్రకు స్వచ్ఛ ఎన్జీవో అవార్డు

-గుబ్బల రాంబాబుకు నగరపు ప్రముఖుల అభినందనలు



**రాజమహేంద్రవరం అక్టోబర్ 03 (అఖండ భూమి న్యూస్):** గత 27 సంవత్సరాల నుండి రాజమహేంద్రవరం కేంద్రంగా వివిధ సామాజిక సేవలు అందిస్తూ నగర ప్రజల, దాతల ఆదరాభిమానాలు పొందింది. స్వచ్ఛ్ ఆంధ్ర మిషన్ చేపట్టిన కార్యక్రమాలను స్వర్ణాంధ్ర ప్రజలకు చేరువ చేయడానికి ఎంతగానో కృషి చేసినందుకు స్వచ్ఛ ఎన్జీవో అవార్డుకి ఎంపికైనట్లు ఈ మేరకు జిల్లా కలెక్టర్ ప్రకటించారు. ఈ సందర్భంగా అక్టోబర్ ఆరవ తేదీన గుబ్బల రాంబాబు ఈ అవార్డును అందుకోనున్నారు.స్వర్ణాంధ్ర సేవా సంస్థకు స్వచ్ఛ ఎన్జీవో అవార్డు రావడం చాలా ఆనందంగా ఉందని రాంబాబు తెలిపారు.1998లో ప్రారంభించబడిన స్వర్ణాంధ్ర సేవా సంస్థ రాజమండ్రి నగరాన్ని సుందర రాజమండ్రి గా మార్చడానికి దోమల నిర్మూలనకు ఇంటింటా లేవటరి గొట్టాలకు నెట్టలు కట్టింది. నగరంలో పచ్చదనం కోసం మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ బాధ్యతను ప్రజల్లోకి ఉధృతంగా తీసుకువెళ్లడానికి వేలాది కరపత్రాలను పంపిణీ చేసింది. తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా వేయాలని చెప్పే కార్యక్రమం ద్వారా డస్ట్ బిన్లను పంపిణీ చేసింది. ప్రజలకు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమాలను చేపట్టింది. స్వర్ణాంధ్ర ప్రాంగణం నిత్యం ఎంతో పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక ప్రణాళిక ద్వారా స్వర్ణాంధ్ర కృషి చేస్తుంది.ఇంటింటికి పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించేందుకు స్టిక్కర్లను అంటించడం ద్వారా ప్రజలకు వారి బాధ్యతను నిత్యం గుర్తు చేసేందుకు స్వర్ణాంధ్ర కృషి చేస్తుంది. స్వర్ణాంధ్ర కుట్టు శిక్షణ విద్యార్థినుల చేత గుడ్డ సంచులు కుట్టించి వేలాదిగా ప్రజలకు, రైతు బజార్లో షాపుల వద్ద పంపిణీ చేసింది.స్వర్ణాంధ్ర సేవా సంస్థ పరిసరాల పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణకు గత రెండున్నర దశాబ్దాలుగా నిర్మాణాత్మక కృషి చేసినందుకు ఈ అవార్డు కు ఎంపిక చేయడం పట్ల పట్ల స్వర్ణాంధ్ర నిర్వాహకులు రాంబాబు హర్షం వ్యక్తం చేశారు. స్వర్ణాంధ్ర బాధ్యతగల స్వచ్ఛంద సంస్థగా మరింత ఉత్సాహంతో స్వచ్ఛ్ ఆంధ్ర కోసం పనిచేస్తామని రాంబాబు తెలిపారు.స్వర్ణాంధ్రకు స్వచ్ఛ ఎన్జీవో అవార్డు రావడం పట్ల స్వర్ణాంధ్ర గౌరవ సలహాదారు సినీ హీరో సుమన్, అధ్యక్షులు రంకాని వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు సి పి రెడ్డి, వ్యవస్థాపకులు పడాల రామిరెడ్డి పలువురు నగర ప్రముఖులు రాంబాబుకు అభినందనలు తెలిపారు.

# దేశ ఆర్థిక స్వావలంబన కోసం మరోసారి స్వదేశీ ఉద్యమం నిత్య నూతనం

-విదేశీ సవాళ్లు ఎదుర్కొంటున్నా జిఎస్టిని కేంద్రం తగ్గించింది

ఆత్మ నిర్భర్ భారత్ లక్ష్యంగా ప్రధాని మోదీ కార్యక్రమాలు

-కూటమి ప్రభుత్వం సూపర్ జీఎస్టీ, సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం

-కాంగ్రెస్ అబద్ధాల కొట్టు నిర్వహిస్తోంది .. వాస్తవాలు తెలుసుకోలేని రాహుల్


-ఖాదీ సంత సందర్శనలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్





**రాజమహేంద్రవరం అక్టోబర్ 03 (అఖండ భూమి న్యూస్):** దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మాగాంధీ నడిపిన స్వదేశీ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రస్తుతం దేశ ఆర్థిక స్వావలంబన కోసం మరోసారి స్వదేశీ ఉద్యమానికి ప్రధాని మోదీ పిలుపునిచ్చారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు, స్వదేశీ అంటే అదేదో పాత చింతకాయ పచ్చడి కాదని, ఇది నిత్య నూతనం అని ఆయన వ్యాఖ్యానించారు. స్థానిక సుబ్రహ్మణ్య మైదానంలో బిజెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఖాదీ సంత రెండవ రోజు శుక్రవారం ఆయన సందర్శించారు. స్టాల్స్ అన్నీ కలియదిరిగి పరిశీలించారు. అనంతరం అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు తదితరులతో కల్సి మీడియాతో మాట్లాడారు. 2014లో మోదీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి నినాదాలతో స్వయం సమృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారని మాధవ్ అన్నారు. రక్షణ రంగం, విదేశాంగ విధానం, మన దేశ ఆర్థిక విధానం, విదేశీ పెట్టుబడులు, ఇలా అన్ని విషయాల్లో దేశం స్వయం సమృద్ధి వైపు నడిపించే చర్యలు తీసుకుంటున్నారని ఆయన అన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడం కోసం మేకిన్ ఇండియా లో భాగంగా ముద్ర లోన్స్ ప్రవేశ పెట్టారని, అందరినీ బ్యాంకింగ్ రంగానికి చేరువ చేసే విధంగా జన్ ధన్ ఖాతాలు తెచ్చారని మాధవ్ వివరించారు. రక్షణ రంగంలో మనం ఎవరిపై ఆధార పడకూడదన్న ఉద్దేశ్యంతో స్వదేశీ పరిజ్ఞానంతో పరికరాలు తయారుచేసే దిశగా అడుగులు వేయడం వలన ఆపరేషన్ సిందూర్ సమయంలో మన రక్షణ వ్యవస్థ గురించి ప్రపంచానికి చాటగలిగామని ఆయన చెప్పారు. ఆపరేషన్ సింధూర్ తర్వాత రక్షణ రంగంలో విదేశాలకు ఎగుమతులు పెరిగాయన్నారు. ఎవరేమనుకున్నా రష్యా, ఇరాన్ ల నుంచి ఆయిల్ కొంటున్నామని , అమెరికా ఎన్ని ఆంక్షలు పెట్టినా బెదిరేదిలేదని మోడీ చాటిచెప్పారని ఆయన అన్నారు. విదేశీ సవాళ్లు ఎదుర్కొంటున్నా సరే, పేద మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకుని జిఎస్టిని కేంద్రం తగ్గించిందని మాధవ్ చెబుతూ జీఎస్టీ 2.0 ని కాంగ్రెస్ రాష్ట్రాలు కూడా అంగీకరించిన విషయం రాహుల్ గాంధీకి తెలియకపోవడం శోచనీయమన్నారు. కాంగ్రెస్ అబద్ధాల కొట్టు నిర్వహిస్తోందని ఆయన ఎద్దేవా చేసారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. పెట్రోల్ పై జిఎస్టి తగ్గించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించట్లేదని ఒక ప్రశ్నకు సమాధానంగా మాధవ్ చెప్పారు. ఎందుకంటే పెట్రోల్ పై కేంద్రం విధిస్తున్న జిఎస్టి 18 శాతమేనని, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే జిఎస్టీ దీనికి రెండు రెట్లు అదనంగా ఉంటోందని, అయినప్పటికి దేశవ్యాప్తంగా పెట్రోల్ పై కూడా ఒకే రేటు తీసుకురావాలనే ఆలోచన కేంద్రానికి ఉందని ఆయన వివరించారు. మద్దిపాటి రజిని స్వదేశీ వస్తు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా బిజెపి అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు తపన చౌదరి, ఖాదీ సంత కన్వీనర్ క్షత్రియ బాలసుబ్రహ్మణ్యం సింగ్, బిజెపి నాయకులు కోడూరి లక్ష్మీనారాయణ, అడబాల రామకృష్ణ, రొంగలి గోపి, నర్సిపల్లి హారిక, కురగంటి సతీష్, కరుటూరి శ్రీనివాసరావు, శెట్టిపల్లి శివ నాగరాజు, బోడపాటి ముత్యాలరావు, వీర వీరాంజనేయులు, మాట్ల ఆంజనేయులు, కాలేపు సాయిరామ్, అడపా వరప్రసాద్, పన్నాల లక్ష్మి సంతోషి, తదితరులు పాల్గొన్నారు.

# చింతలూరు శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి స్నపన పీఠం బహుకరణ.



**ఆలమూరు, అక్టోబర్ 3( అఖండ భూమి న్యూస్):** ఉత్తరముఖ సింహద్వార క్షేత్రంగా విరాజిల్లుతున్న చింతలూరు శ్రీదేవి,భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి వారి ఆలయానికి ఆలమూరు వాస్తవ్యులు మేకా వేంకట కృష్ణ సత్య శ్రీనివాస్,రమ్యల కుమార్తె వేదవర్షిణి తన మొదటి నెల జీతం రూ.24,321/ల తో స్నపనపీఠం మరియు శంఖు చక్ర సహస్ర ధారలు తయారు చేయించి నేడు విజయ దశమి సందర్భంగా ఆలయానికి బహూకరించారు. "స్నపన పీఠం" అనేది దేవతా విగ్రహాలకు పవిత్ర స్నానం(అభిషేకం) చేయించే "స్నపన తిరుమంజనం"లో వాడే ఒక రకమైన పీఠం, ఇది ఉత్సవాలలో దేవతా విగ్రహాలను కూర్చోబెట్టి స్నానం చేయించడానికి ఉపయోగిస్తారు.ఈ పీఠంలో కొబ్బరినీళ్లు, తేనె, గంధం,వివిధ సుగంధ ద్రవ్యాలు మరియు పసుపుతో అభిషేకం చేస్తారు. స్నపనపీఠం మరియు శంఖు చక్ర సహస్ర ధారలు తయారు చేయించి ఇచ్చిన దాతను పలువురు అభినందించారు.

# దళితవాడలో గొంతాలమ్మ దుబ్బు

నాతవరంలో సంబరం



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 03 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో దళితవాడలో పూర్వం నుండి ఆచారంగా వచ్చు గుంతలమ్మ దుబ్బు ని విజయదశమి రోజున తీయుటకు పెద్దలు నిర్ణయించినందున దుబ్బు తీయుటకు భక్తిశ్రద్ధలతో పురవీధులలో సంబరం తో పాటు వెళ్లి డబ్బును తీసి గొంతాలమ్మ దెబ్బ వద్ద పెట్టి భక్తిశ్రద్ధలతో పూజలు ఆచరించి అమ్మవారి ఆశీస్సులు పొందారు ఈ కార్యక్రమం గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు సహాయ సహకారంతో జరిగాయని కమిటీ సభ్యులు తెలిపారు

## సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై వ్యవసాయ శాఖ అవగాహన



**యర్రగొండపాలెం అక్టోబర్ 03 (అఖండ భూమి న్యూస్):** శుక్రవారం రోజు ఎర్రగొండపాలెం పట్టణంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ జీఎస్టీ2.0 ట్రాక్టర్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేకూరు సుబ్బారావు పాల్గొన్నారు. ముందుగా ట్రాక్టర్ ర్యాలీని జండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఫ్ల కార్డులు మరియు కరపత్రాలను ఆవిష్కరించారు. రైతులు మరియు సిబ్బందితో కలిసి ఎర్రగొండపాలెం మండల వ్యవసాయ శాఖ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక రైతు సేవ కేంద్రంలో రైతులతో మీటింగ్ నిర్వహించారు. చేకూరు సుబ్బారావు గారు మాట్లాడుతూ జిఎస్టి 2.0 తో తో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. అన్ని వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ 12% నుండి 5% వరకు తగ్గింది అని తెలిపారు.కూటమి ప్రభుత్వం తీసుకున్న జీఎస్టీ సంస్కరణలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రతి వ్యవసాయ పరికరం పై తగ్గిన ధరలను రైతులు గమనించాలని తెలిపారు. సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ వెంకటరమణ మాట్లాడుతూ సస్యరక్షణ పరికరాలపై 2600 రూపాయల వరకు తగ్గుతుందని తెలిపారు. ట్రాక్టర్ పరికరాలపై 23000 రూపాయల వరకు ఆదా చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా ట్రాక్టర్ పై 85000 రూపాయల వరకు ఆదా చేసుకోవచ్చు అని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం మండల వ్యవసాయ అధికారి కే. నీరజ, కూటమి నాయకులు, వ్యవసాయ సిబ్బంది, మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

# తూతూ మంత్రంగా గ్రామ సభ.

కోరం లేకుండానే గ్రామసభ పూర్తి.



**అనంతగిరి, అక్టోబర్ 03 (అఖండ భూమి న్యూస్):** అనంతగిరి మండలం, పినకోట గ్రామాల్లో నిర్వహించాల్సిన గ్రామ సభ తూ తూ మంత్రంగా జరిగింది.పినకోట గ్రామంలోని జరిగిన గ్రామ సభకు పంచాయతీ సర్పంచ్ ఎస్.గణేష్ అనివార్య కారణాలు వల్ల హాజరు కాకపోవడంతో గ్రామ సభను పంచాయతీ సెక్రటరీ కూటమి నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు,రెండు రోజుల ముందుగా గ్రామ సభల నిర్వహణ గురించి గ్రామాల్లో దండోరా,ప్రధాన కూడల్లో ఎజెండాతో కూడిన పోస్టర్లు అతికించాల్సి ఉంది. అధికారులు,పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల కనుచూపు మేర పోస్టర్లు కనిపించలేదు,దండోరా మోగ లేదు.గ్రామ సభల్లో వార్షిక లెక్కలు,ఆడిట్ నివేదిక, 15వ ఆర్థిక సంఘం, ఎన్ఆర్ఈజీఎస్, గ్రామ పంచాయతీ నిధులు నుంచి చేపట్టిన, చేపడుతున్న పనుల వివరాలు, పారిశుద్ధ్యం,నీటి సమస్య తదితర విషయాలపై చర్చించాలి, కానీ చర్చించాల్సిన విషయాలను సైతం గాలికి వదిలేసి గ్రామ సభలను నామమాత్రంగా ముగించారని పలు గ్రామాల గిరిజనులు అసంతృప్తి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పంచాయతీ అధ్యక్షులు డి. రాజబాబు, పంచాయతీ టీడీపీ ప్రధాన కార్యదర్శి జె. అప్పలకొండ,పంచాయతీ కార్యదర్శి,జనసేన కార్యకర్త చింతా దేముడు, వార్డు సభ్యులకు,తక్కువ సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# జీనబాడులో గ్రామ సభ



**అనంతగిరి, అక్టోబర్ 03 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లా,అనంతగిరి మండలం,జీనబాడు పంచాయతీలో శుక్రవారం సర్పంచ్ ఎస్.మాదవి ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు.ఈ గ్రామ సభలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు విడుదల చేసిన నిధులు గురించి పంచాయతీ సెక్రటరీ రమ్య వివరించారు. అనంతరం పంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు తీర్మాణాలు చేసారు.ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ అధ్యక్షులు జి.సురేష్,టిడిపి పార్టీ సెక్రెటరీ కె. చంటి పంచాయతీ సెక్రెటరీ రమ్య,అంగన్వాడి సూపర్వైజర్, ఎస్.వరలక్ష్మి ఫారెస్ట్ గార్డ్,సాయి, సచివాలయం సిబ్బంది,ఉపాధి హామీ సిబ్బంది,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు మంజూరు చేయాలనీ వినతి.

సెక్రటరీని కలసిన పలు గ్రామాల గిరిజనులు.



**అనంతగిరి, అక్టోబర్ 03 (అఖండ భూమి న్యూస్):** అనంతగిరి మండలం, పినకోట పంచాయతీ పరిధిలో గ్రామాలకు సీసీ రోడ్డు,రచ్చ బండ మంజూరుకు పంచాయతీ సెక్రటరీ కి శుక్రవారం వార్డు సభ్యులు,జి.జమ్ములు ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంచాయతీ పరిధిలో గల గుమ్మంతి, పీసుమామిడి కరకవలస, వాజంగి గ్రామలకు సిసి రోడ్డు,పీసుమామిడి గ్రామానికి రచ్చబండ కొరకు పినకోట గ్రామ పంచాయతీ కార్యదర్శికి గ్రామ సభలో వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జి.జమ్ములు, జనసేన కార్యకర్త చింతా దేముడు,ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# మృతని కుటుంబానికి ఆర్థిక సహాయం



**దేవనకొండ అక్టోబర్ 03 (అఖండ భూమి న్యూస్):** తెర్నెకల్లు గ్రామం జై భీమ్ యువజన సేవా సంఘం మరియు హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో మానవతా విలువలను ప్రతిబింబించే విధంగా ఒక పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.మొగతల్ ఆంజనేయులు కుమారుడు మొగతల్ నాగరాజు అక్టోబర్ 1వ తేదీన అనారోగ్యంతో కన్నుమూశారు.ఆ కుటుంబం దయనీయ స్థితిని గమనించిన సంఘం,యూనియన్ ప్రతినిధులు ముందుకొచ్చి కుటుంబానికి ?10,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, హమాలీ యూనియన్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.బాధిత కుటుంబానికి సంఘం తరపున సానుభూతి ప్రకటిస్తూ,భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సహాయ కార్యక్రమానికి ఆర్థికంగా, భౌతికంగా సహకరించిన ప్రతి ఒక్కరికి జై భీమ్ యువజన సేవా సంఘం మరియు హమాలీ యూనియన్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.స్థానికంగా ఈ కార్యక్రమం చర్చనీయాంశంగా నిలిచింది.

## శ్రీ లక్ష్మీ కొండ మాధవ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు



**దేవనకొండ అక్టోబర్ 03 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని శ్రీ లక్ష్మీ కొండ స్వామి దేవాలయంలో గురువారం దసరా పండుగను పురస్కరించుకొని ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. దేవాలయంలో ఉదయం నుంచే భక్తుల రద్దీ కనిపించింది. పురోహితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక హెూమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు కుటుంబ సమేతంగా హాజరై స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ వేడుకలో ఉప సర్పంచ్ బెల్ కొట్టే ఈరన్న, మాజీ విద్యా కమిటీ చైర్మన్ వెంకప్ప, ఎంపీటీసీ కోటిరెడ్డి నామాల శ్రీను, బి. చిన్న హనుమంతు, మాజీ ఎంపీటీసీ పాలసీ రెడ్డి, పూజారి గట్టం నాగరాజు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్ద వెంకటరెడ్డి ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలను శ్రద్ధాభక్తులతో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన గ్రామ పెద్దలు %-% ఈ దేవాలయం గ్రామానికి ఆధ్యాత్మిక కేంద్రమని, ప్రతి ఏడాది దసరా వేళ భక్తులు ఏకమై పూజల్లో పాల్గొనడం ఆనవాయితీగా మారిందని తెలిపారు. పండుగ సందర్భంగా గ్రామంలో విద్యుత్ దీపాలతో అలంకరణలు, మేళాలు, డప్పు వాయిద్యాలతో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు సాంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని కోలాటాలతో వేడుకకు ప్రత్యేక రంగులు పులిమారు. స్థానిక యువకులు, సేవా సంఘాలు ఏర్పాట్లలో చురుకుగా వ్యవహరించగా, గ్రామస్తులు స్వచ్ఛందంగా పూజా ఏర్పాట్లకు సహకరించారు. పూజల అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించగా వందలాది మంది భక్తులు భోజనంలో పాల్గొన్నారు.


## మినీ గోకులం సద్వినియోగం చేసుకోండి

### టిడిపి సీనియర్ నాయకులు పిలుపు




**దేవరకొండ అక్టోబర్ 3(అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని పుల్లాపురం గ్రామంలో శుక్రవారం మినీ గోకులం షెడ్ భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి సీనియర్ నాయకులు మాట్లాడుతూ పశు సంవర్ధక రంగాన్ని ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న పలు కార్యక్రమాల్లో భాగంగానే మినీ గోకులం పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. పశువులు, మేకలు, గొర్రెలను ఉంచేందుకు అనువైన సదుపాయాలతో ఈ షెడ్లను నిర్మిస్తున్నారని, రైతులు, కాపరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. వారు మాట్లాడుతూ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పశుసంవర్ధక రంగం కీలక పాత్ర పోషిస్తుందని, ఈ రంగానికి అవసరమైన మౌలిక వసతులు అందితే రైతుల ఆదాయం పెరిగి గ్రామాల అభివృద్ధికి దోహదం చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం సబ్సిడీ పద్ధతిలో మినీ గోకులం షెడ్లను నిర్మించడం ఒక శుభ పరిణామమని, ఈ పథకాన్ని ప్రతి అర్హుడూ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు చిన్న వెంకప్ప, వాసు, పరమాల నాగేష్, చిన్న తిమ్మప్ప, బాట మీద రాజు, కోలంట్ల నాగేంద్ర, కోలంట్ల రంగా, శివ, అలవాల నాగేంద్ర, దాసరి లతీఫ్ ,జనసేన నాయకులు లక్ష్మన్న, రామాంజనేయులు తదితరులు మాట్లాడుతూ, పథకంపై ప్రజల్లో అవగాహన పెంచేలా గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న ప్రజలు పశుసంవర్ధక రంగానికి మినీ గోకులం పథకం మేలు చేస్తుందనే విశ్వాసం వ్యక్తం చేశారు.

## గౌతమి జీవ కారుణ్య సంఘం అనాధ వృద్ధుల కు యాపిల్ పండ్లు పంపిణీ చేస్తున్న డాక్టర్ టీ.కే...



**రాజమహేంద్రవరం అక్టోబర్ 03 (అఖండ భూమి న్యూస్):** అక్టోబర్ రెండో తేదీ మహాత్మా గాంధీ యొక్క జయంతి సందర్భంగా స్థానిక గౌతమి జీవ కారుణ్య సంఘం అనాధ వృద్ధుల చరణాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టీకే విశ్వేశ్వర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించడం జరిగినది అనంతరం సంఘంలో ఉన్న అనాధ వృద్ధులకు యాపిల్ పళ్ళు పంచిపెట్టడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చాక పుల్లారావు గారు జిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ రాజశేఖర్ గారు జిల్లా అసంఘటిత కార్మికుల సంఘ చైర్మన్ దొంతుపల్లి రామ్ కుమార్ సంఘ డాక్టర్ గారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్భంగా టీకే మాట్లాడుతూ మహాత్మా గాంధీ గారు దేశానికి చేసిన సేవలు అలాగే కుష్టి రోగులకి అనాధ వృద్ధులకు ఆయన చేసిన సేవలు గురించి వివరించి దేశ స్వతంత్రానికి ఆయన చేసిన కృషిని కొనియాడినారు.

## పాఠశాలలకు గణిత - సైన్స్ కిట్స్ పంపిణీ: యంఇఓలు



**యర్రగొండపాలెం అక్టోబర్ 03 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని ప్రాధమికోన్నత పాఠశాలలు (8) ,ఉన్నత పాఠశాలలు (11) వారికి గణిత మరియు సైన్స్ కిట్స్ పంపిణీ చేసినట్లు యంఇఓ ఆంజనేయులు తెలిపారు. సైన్స్ కిట్స్ లలో స్ప్రింగ్ బాలెన్స్ , లేబరేటరీ స్టాండ్ , బైమెటాలిక్ స్ట్రిప్ ,అయస్కాంత సూచి , వివిధ రకాల అయస్కాంతాలు ,, సూక్ష్మ దర్శిని , పెరిస్కోప్ , బీకర్ , మొదలైన పరికరాలతో కూడిన యుపి మరియు హైస్కూలు వారికి వారివారి స్థాయి అవసరాలకనుగుణంగాయన్ సి ఇ ఆర్ టి వారి ద్వారా కిట్లు యివ్వబడినట్లు యంఇఓ ఆంజనేయులు తెలిపారు. పాఠశాలలో పాఠ్యాంశ బోధనలో ఈ కిట్లు చాలా బాగా ఉపయోగ పడుతాయనీ కృత్యాధారబోధన ద్వారా విద్యార్థులలో సృజనాత్మక పెంపొందించవచ్చునని ఆవిధంగా బోధన జరుపాలన్నారు. ఈ కిట్ల కు సంబంధించిన ప్రయోగశాల రికార్డులు రిజిష్టర్ నిర్వహించాలనీ , కిట్ లలో వుండే మాడ్యూల్ ఉపయోగించుకుని ప్రయోగాలు నిర్వహించాలని తెలిపారు. మరో యంఇఓ మల్లూ నాయక్ మాట్లాడుతూ విద్యార్థికి ప్రయోగాలు చేయించటం వలన స్వానుభవంతో నేర్చుకోగలుగుతాడనీ , తన తప్పులు తను తెలుసుకోగలుగు తాడనీ , కృత్యాధారబోధన కు ఈ కిట్స్ చాలా ఉపయోగమన్నారు. ముఖ్యంగా సైన్స్ ప్రయోగాలు , గణిత కొలతలలో విద్యార్థులకు ఇవి ఉపయోగంగా వుంటాయనీ వీటిని బోధనలో తప్పనిసరిగా ఉపయోగించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీ శాకమూరి శ్రీనివాస్ , హరియ నాయక్, శ్రీకాంత్ ,పాల్గొన్నారు అనంతరం ఎంఇఓ ఆంజనేయులు కొత్త పల్లి,%ఎవశీ% మల్లు నాయక్ తిరుమల గిరి స్కూల్లలో మధ్యాహ్న భోజనం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తదితరులు పాల్గొన్నారు

## దుర్గామాత శోభయాత్రను ప్రారంభించిన ఎస్సై వినయ్



**ఆలేరు అక్టోబర్ 3. (అఖండభూమి న్యూస్):** విజయదశమి పర్వదినం సందర్భంగా నిర్వహించిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో దుర్గామాత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారి శోభాయాత్రను శుక్రవారం నాడు ఆలేరు ఎస్సై వినయ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు నిర్వాహకులు శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామ పురప్రముఖులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## ట్రాఫిక్ ఆపడంతో పోలీసులపై తిరగబడిన ప్రజలు.





**కొడంగల్ అక్టోబర్ 3. (అఖండభూమి న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోసం గంటల తరబడి ట్రాఫిక్ ను నిలిపివేయడంతో ప్రజలు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డుపై ఆందోళనకు దిగారు. వికారాబాద్ జిల్లా కొండారెడ్డిపల్లి లో దసరా వేడుకల అనంతరం పరిగి మీదుగా కొడంగల్ వెళ్ళిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ నేపథ్యంలో పరిధిలోని కొడంగల్ చౌరస్తా వద్ద గంటల తరబడి పోలీసులు ట్రాఫిక్ ను ఆపివేయడంతో ప్రజలు తిరుగుబాటు చేశారు. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అవ్వడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, సిఎం డౌన్ డౌన్ అని అన్నారు. ఈ సందర్భంగా పోలీసులు వాహనదారులకు నచ్చజెప్పి, ముఖ్యమంత్రి వెళ్లిన అనంతరం ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు....

## దేశ రక్షణ చేయడంతో పాటు రక్తదానం చేయడం అభినందనీయం

### ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 03 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల కేంద్రానికి చెందిన బాణాల మహేందర్ రెడ్డి బోర్డర్ సెక్యూరిటీ ఫోర్సులో హెడ్ కానిస్టేబుల్ గా 23 సంవత్సరాలుగా విధులను నిర్వహిస్తూ ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తూ మానవత్వాన్ని చాటుతున్నాడని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ డాక్టర్ బాలు తెలియజేశారు. దేశ రక్షణ కోసం ఒకవైపు విధులను నిర్వహిస్తూ, తోటి వారి ప్రాణాలను కాపాడాలనే మంచి ఉద్దేశంతో ఐదవ సారి రక్తదానం చేసినందుకు బాణాల మహేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణాలను కాపాడడం జరిగిందని అన్నారు. దేశం కోసం పనిచేస్తూనే మానవత్వాన్ని చాటుతున్నడం అభినందనీయమని అన్నారు. కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీల తరపున అభినందనలు తెలియజేశారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న సిఐటియు....

### సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి వెల్లడి....



**సారపాక అక్టోబర్ 3. (అఖండభూమి న్యూస్):** భవన నిర్మాణ కార్మిక సంక్షేమం కోసం సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన అనేక పోరాటాల ఫలితంగానే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేశారని సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి అన్నారు. శుక్రవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సారపాక యూత్ కార్యాలయంలో జరిగిన భవన నిర్మాణ కార్మికుల సంఘం కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డునుండి కార్మికులకు చేయాల్సిన ఆర్థిక సహాయని తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. జిల్లా గౌరవ అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అక్టోబర్ 4న అశ్వరావుపేట మండలంలో భవన ఇతర నిర్మాణ రంగా కార్మికుల జిల్లా మహాసభకు కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మిక హక్కులను కాపాడే సిఐటియు నేతృత్వంలోని భవన నిర్మాణ, ఇతర నిర్మాణ కార్మికుల మహాసభలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కులంకుశంగా చర్చించి, భవిష్యత్తు కార్యచరణ రూపొందించేందుకు దోహదపడతాయని ఆశ భావం వ్యక్తం చేశారు. అక్టోబర్ 8, 9 తేదీలలో రాష్ట్ర మహాసభలను భద్రాచలం పట్టణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభల విజయవంతం కోసం అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. మహాసభలకు ఎంపికైన ప్రతినిధులు సకాలంలో హాజరై, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎస్ శ్రీనివాస్, కార్యదర్శి వై అప్పారావు, నాయకులు మల్లయ్య, వెంకన్న, బిక్శ్మా, పాండు, రమణయ్య, ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు....

## ఘనంగా అలాయ్, భలాయ్....



**హైదరాబాద్ అక్టోబర్ 3 (అఖండభూమి న్యూస్):** మాజీ గవర్నర్, మాజీ కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ ప్రతి విజయదశమి పర్వదినం సందర్భంగా నిర్వహించే అలాయ్ బలాయ్ కార్యక్రమం శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా బంద్రు శోభారాణి ప్రభాకర్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ విమలక్క, యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ దడిగే ఇస్తారి, సిపిఐ జిల్లా నాయకులు కొల్లూరి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి దసరా పండుగ అనంతరం సాంప్రదాయ బద్ధంగా జరిగే ఈ కార్యక్రమంలో రాజకీయ, సామాజిక, సాంస్కృతిక రంగాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని, తెలంగాణ ప్రత్యేకతను చాటుతున్నారని చెప్పారు. ఇంత అద్భుతమైన సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ తరతరాలకు స్ఫూర్తినిచ్చేలా ముందుకు సాగుతున్న దత్తాత్రేయ సేవలను కొనియాడారు....

## గుంతల మయంగా కులను పాక వాగు....

### పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు....





**ఆలేరు అక్టోబర్ 3 (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామ సమీపంలోని పెద్ద వాగు గుంతల మయమై ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ వంతెన ను హై లెవెల్ వంతెనగ నిర్మించి, ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని అనేక సంవత్సరాలుగా అఖిలపక్షం ఆధ్వర్యంలో పోరాటాలు చేసినప్పటికీ ఇలాంటి ప్రయోజనం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కోసం కృషి చేయాలని కోరుతున్నారు....

## సర్వ సమాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన విజయదశమి వేడుకలు



**బాల్కొండ నియోజకవర్గం అక్టోబర్ 03 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల కేంద్రంలో గురువారం నాడు విజయదశమి పండుగ భీంగల్ సర్వ సమాజ్ అధ్యక్షుడు నీలం రవి అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడినద భీంగల్ లో వైభవంగా విజయదశమి భీంగల్ పట్టణంలో గురువారం విజయదశమి (దసరా) పండుగను పట్టణ ప్రజలు ఆనందోత్సాహాలతో సంతోషంగా జరుపుకున్నారు. భీంగల్ గ్రామ అభివృద్ధి కమిటీ వారు దసరా ఏర్పాట్లను ఘనంగా ఏర్పాటు చేశారు. పట్టణంలోని నంది గల్లీలో గల జంబి గద్దెపై జమ్మి వృక్షాన్ని ఉంచి వేద పండితులైన బ్రాహ్మణోత్తములు జమ్మి పూజను నిర్వహించారు. విజయదశమి సందర్భంగా కమిటీ అధ్యక్షుడు నీలం రవి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పండుగ శాంతియుతంగా జరుపుకోవాలని రాజకీయ పార్టీలకు అతీతంగా పండుగ జరుపుకోవాలని కోరారు భీమ్గల్ సర్వ సమాజ్ కమిటీ తరఫున భీంగల్ పట్టణ ప్రజలకు శుభకాంక్షలు తెలిపారు గ్రామ కమిటీకి సహకరించిన గ్రామ ప్రజలకు నాయకులకు గ్రామ పెద్దలకు సహకరించిన పోలీసు శాఖకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు పండుగని ఉద్దేశించి అధ్యక్షుడి నీలం రవి ఈ పండుగ ప్రతి ఒక్కల జీవితాల్లో సుఖ శాంతి రావాలని కోరుకున్న భక్తులకు ప్రతి ఒక్కరికి మేలు జరగాలని ఈ పూజా కార్యక్రమంలో ఆయన యజ్ఞంలో ఆ దేవుడికి గ్రామ ప్రజలది కోరికలు తీర్చాలని కోరుకున్నారు ఈ పూజా కార్యక్రమంలో భీంగల్ పట్టణ మేధావులు బిపారస్తులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని దేవుడు ఆశీర్వాదం పొందారు

## దామోదర్ రెడ్డికి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు....



**హైదరాబాద్ అక్టోబర్ 3. (అఖండభూమి న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, తుంగతుర్తి, సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి భౌతిక కాయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చారు. దామోదర్ రెడ్డి ప్రజా సేవను కొనియాడారు. ఆయన మృతి సమాజానికి, తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.....

## విజయదశమి పండుగ ఘనంగా నిర్వహించిన గ్రామ అభివృద్ధి కమిటీ



**బాల్కొండ నియోజకవర్గం అఖండ భూమి మెండోరా మండల్ అక్టోబర్ 03 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మెండోర మండల కేంద్రంలోని వెల్గటూర్ గ్రామంలో దసరా సంబరాలు ఘనంగా గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జరిగయి...గ్రామ అధ్యక్షులు బద్దం శ్రీనివాస్ మాట్లడుతూ గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తేలిపారు. ఎలకటూరు గ్రామ ప్రజలు అందరూ సుఖశాంతులతో ఉండాలని జీవితంలో ప్రతి ప్రతి ఒక్కరికి మంచిగా జరగాలని ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేవుడు ఆశీర్వాదం గ్రామ ప్రజలపై ఉండాలని కోరారు గ్రామంలో ప్రజలు అందరూ కలిసిమెలిసి ప్రతి పండుగ ఇలాగే జరుపుకోవాలని అధ్యక్షుడు ఆయన మాటల్లో గ్రామ ప్రజలకు తెలియజేశారు ఈ పండుగ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు మెండోరా మండల్ వెల్కటూర్ గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయంలో అంగరంగ వైభవంగా అమ్మవారికి అభిషేకం చేయడం జరిగింది గ్రామ మహిళలు గ్రామ పెద్దలు కలిసి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు మహిళలు అమ్మవారికి గాజులు చీరలు అమ్మవారికి సమర్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు మహిళలు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు

## దసరా వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల దంపతులు





**యాదగిరిగుట్ట అక్టోబర్ 3. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట మండలంలోని సైదాపూర్ (ఎమ్మెల్యే సొంత గ్రామం) గ్రామంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య దసరా పండుగ వేడుకలలో సకుటుంబ సమేతంగా పాల్గొన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ విప్ కార్యాలయంలో ఆయుధపూజ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం సైదాపూర్ గ్రామంలో వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తదనంతరం వాహన పూజ కార్యక్రమం ముగించుకొని సైదాపూర్ గ్రామంలోని జమ్మి చెట్టు వద్ద ప్రదక్షిణలు చేసి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులు కలిసి దసరా వేడుకలను నిర్వహించారు.....

## శమీ పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అనుక్షమయ్య.



**ఆలేరు అక్టోబర్ 3. (అఖండభూమి న్యూస్):** విజయదశమి పర్వదిన సందర్భంగా బుధవారం నాడు, యాదాద్రి భువనగిరి జిల్లా, ఆత్మకూరు ఎం మండలంలోని పారుపల్లి గ్రామంలోని తన వ్యవసాయ క్షేత్రంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ తన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పార్టీ నాయకులతో కలిసి శమీ పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు......

## అశోక్ గౌడు కు దసరా శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు



**ఆలేరు అక్టోబర్ 3.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ ను, రాజపేట మండల మండల కేంద్రంలోని ఆయన నివాసంలో ఆలేరు బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి సుంకరి సృజన్ కుమార్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ, పట్టణ నాయకులు కళ్లెం రాజు గౌడ్, అయిలి సందీప్ గౌడ్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.....

## అహింస ,శాంతికి మార్గం మహాత్మా గాంధీ ఆదర్శం...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 03 (అఖండ భూమి న్యూస్):** మహాత్మా గాంధీ చూపిన అహింసా, శాంతి మార్గం ద్వారానే సమాజంలో ఉన్న సమస్యలు, విభేదాలు, వత్తిడులను అధిగమించొచ్చని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. గురువారం మార్కెట్ యార్డ్ గంజిలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహాత్మా గాంధీ కేవలం స్వాతంత్ర్య సమరయోధుడు మాత్రమే కాక, అహింసా సిద్ధాంత పితామహుడని, ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రజల్లో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొల్పడంలో ఆయన చూపిన మార్గం ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్ తహసిల్దార్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## భారీగా పెరిగిన మద్యం అమ్మకాలు....



**ఆలేరు అక్టోబర్ 3. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో దసరా పండుగ సందర్భంగా మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. గురువారం నాడు గాంధీ జయంతి కావడంతో సెప్టెంబర్ 30, అక్టోబర్ 1న మొత్తం 419 కోట్ల రూపాయల మద్యం అమ్మకాలు జరిగాయని చెప్పారు. ఈ అమ్మకాలలో సెప్టెంబర్ 30న 33 కోట్ల మద్యం అమ్మకాలు అయినట్లు తెలిపారు. అక్టోబర్ 1న 86 కోట్ల విక్రయాలు జరిగాయని వెల్లడించారు. సాధారణ అమ్మకాలతో పోలిస్తే సెప్టెంబర్ 26 నుండి మద్యం అమ్మకాలు రెట్టింపు అయ్యాయని వివరించారు....

## సాధారణ వ్యక్తిగా దసరా వేడుకలలో పాల్గొన్న ప్రభుత్వ విప్....



**యాదగిరిగుట్ట అక్టోబర్ 3. (అఖండభూమి న్యూస్):** దసరా పండుగ సందర్భంగా హంగు ఆర్భాటాలకు వెళ్లకుండా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో సాధారణ వ్యక్తుల తిరుగుతూ, ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలో సాధారణ వ్యక్తి తరహాలో టీ స్టాల్ దగ్గర టీ తాగి ప్రజలతో మమేకం అవ్వడాన్ని పలువురు హర్షించారు. చిన్న పదవి ఉంటే అంగో ఆర్భాటాలు చేసే ప్రస్తుత ధర్నంలో ప్రభుత్వ విప్ స్థాయిలో ఉండి, ప్రజలతో మమేకం అవడం చెర్చనీయాంశంగా మారింది....

# మహాత్మగాంధీ నేటి యువతకు ఆదర్శప్రాయుడు సిపిఎం...

**మహాత్మా గాంధీని చెడుగ చూపించే ఆర్ఎస్ఎస్ ప్రచారాన్ని ఖండించాలి..**

**గాంధీ అంతకులు దేశద్రోహులు..**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 03 (అఖండ భూమి న్యూస్):** అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కామారెడ్డి గాంధీ గంజ్ లో ఉన్న విగ్రహానికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ. దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలను అర్పించిన అనేకమంది శాతం సమరయోధుల తో పాటు బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా స్వాతంత్ర పోరాటానికి నాయకత్వం వహించిన తన పద్ధతిలో సత్యాగ్రహ దీక్షలో అహింసా మార్గం క్విట్ ఇండియా ఉద్యమం లాంటి పోరాటాలతో బ్రిటిష్ వారిపై దేశ ప్రజలందరూ ఉద్యమాన్ని నడిపే తట్లుగా ప్రజలను ఉత్తేజపరిచి దేశానికి స్వాతంత్రం రావడానికి కృషి చేసిన మన జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు . కానీ నిన్ననే వందరోజుల పండగ జరుపుకున్న ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ సంఘాలు మహాత్మా గాంధీ హంతకుడిని దేవుడిలాగా గాంధీ గారిని దేశద్రోహి లాగా చిత్రించే కుట్రలు చేస్తున్నారని తెలిపారు. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర పోరాటంలో ఎన్నడూ పాల్గొనని ఆర్ఎస్ఎస్ పాల్గొనకూడదని అన్నారు. హుకుం జారీ చేసిన వారి నాయకత్వం అలాగే స్వాతంత్ర పోరాటంలో అనుకోకుండా అరెస్టయి జైలుకెళ్లిన సావర్కర్ బ్రిటీష్ వారికి క్షమాభిక్ష ఉత్తరం రాసి వారిచ్చే పెన్షన్ డబ్బులు తీసుకొని బ్రిటిష్ పాలకులకు అనుకూలంగా నడవడం అనేది చరిత్ర సత్యం అని తెలిపారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం మన ప్రధాని మోదీ గారు ఒకవైపు గాంధీ మహాత్మునికి నివాళులర్పిస్తూనే మరోవైపు గాంధీ హంతకుడైన గాడ్సే కు గుడి కట్టి ముక్కడమనేది రెండు నాలుకల ధోరణి అని అన్నారు. సోషల్ మీడియా వేదికగా మహాత్మా గాంధీని కించపరుస్తున్న ఆర్ఎస్ఎస్ బిజెపి ఐటి సెల్ విభాగాన్ని గతంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆర్ఎస్ఎస్ ను ఏ విధంగా నిషేధించారో అలాగే నిషేధించాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా యువత ఏదైతే గాంధీ మహాత్మా పై జరుగుతున్న చెడు ప్రచారాన్ని నమ్మకూడదని చెడు ప్రచారం చేసే వారెవరైతే ఉన్నారో వాళ్లు స్వాతంత్ర పోరాటంలో పాల్గొనలేదని అన్నారు. మహాత్మాకు చూపిన అహింస మార్గం పోరాట మార్గం ఏదైతే ఉందో దాన్ని నేటి యువత ఆదర్శంగాద తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సత్యం,, శ్రీనివాస్ ,అరుణ్ కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నాన్నగారి ఆశయాలను కొనసాగించడమే లక్ష్యం: యువనేత మంచుకొండ సంజయ్ : !!



**చండూర్ అక్టోబర్ 03 (అఖండ భూమి న్యూస్):** తన తండ్రి మంచుకొండ వెంకన్న గారి ఆశయాలను కొనసాగించడమే తనయుడిగా తనకున్న లక్ష్యం అని యువ నేత మంచు కొండ సంజయ్ అన్నారు. ప్రజలకు ఆయన దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ మాట్లాడారు. సర్పంచ్ గా ఎంపీపీగా మార్కెట్ కమిటీ చైర్మన్ గా, జాతీయ టెలికం డైరెక్టర్గా ఇలా పలు పదవులు అలంకరించి ప్రజల్లోనే కాదు చందూరు అభివృద్ధిలో తన తండ్రి చెరగని ముద్ర వేసుకున్నారని తెలియజేశారు. ప్రజలు ఆయన్ను బాస్ గా పిలిచేవారని మంచుకొండ వెంకన్నగా కంటే బాస్ గానే ఆయన పిలవబడేవారని బాస్ అంటే ఈ చుట్టుపక్కల తెలియని వారే ఉండరని అన్నారు. ఆయన అందించిన విలువలను కాపాడుకుంటూ భావితరాలకు అందించేందుకు తానోక్ వారధి అవుతానన్నారు. చందూరులో ప్రభుత్వ ఆసుపత్రి, మార్కెట్ యార్డ్, పోలీస్ క్వాటర్ నిర్మాణం, బిఎస్ఎన్ఎల్ టవర్, ఖాదీ బండార్, బ్రహ్మంగారి గుడి నుంచి కస్తాల ఎక్స్ రోడ్ వరకు డబల్ రోడ్డు, ఎమ్మార్వో, ఎండిఓ ఆఫీస్ భవనాలు ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన చందూరు అభివృద్ధిలో చిరస్మరణీయుడు అన్నారు. ఆయన వారసుడిగా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన తనకు ప్రజలు నిండు మనసుతో దీవించి కౌన్సిలర్ అవకాశం ఇచ్చారన్నారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తూ వస్తున్నానని తెలిపారు.

# కార్యకర్తలతో నిండిన బీర్ల నిలయం....



**యాదగిరిగుట్ట అక్టోబర్ 3. (అఖండభూమి న్యూస్):** విజయదశమి పర్వదినం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని బీర్ల నిలయం కార్యకర్తలతో నిండిపోయింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఆయన సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత లు కార్యకర్తలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మట్టిలో మాణిక్యం





**బెల్లంపల్లి అక్టోబర్ 03(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని అంకుశం,లింగదరి గూడ గ్రామానికి చెందిన చునారు కార్ గురుదాస్ కుమారుడు చునారు కార్ భువనేశ్వర్ ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన నీటి పరీక్షలో 380 మార్కులు సాధించి ఎంబీబీఎస్ కోర్సు చేయడానికి అర్హత సాధించిన అతనిని శుక్రవారం వారి ఇంటికి వెళ్లి సాలువతో సన్మానించిన బెల్లంపల్లి మండల సిపిఐ కార్యదర్శి కామ్రేడ్ బొంతల లక్ష్మీనారాయణ,చంద్రవెల్లి సింగల్ విండో డైరెక్టర్ కామ్రేడ్ మూల శంకర్ గౌడ్, అంకుశం గ్రామ సిపిఐ శాఖ కార్యదర్శి కామ్రేడ్ బొంతల హనుమంతు లు సన్మానించడం జరిగినది.వీరి తండ్రి తిర్యాని మండలం గిన్నెదరి ప్రైమరీ హెల్త్ సెంటర్లో అటెండర్గా పనిచేస్తున్నాడు, నిరుపేద కుటుంబం నుండి మాగ్రామ పంచాయతీ అంకుశం నుండి ఉన్నత స్థాయికి ఎంబీబీఎస్ సీటును సాధించినందుకు మాకు గర్వంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆ గ్రామ ప్రముఖులందరూ పాల్గొని అతనిని సన్మానించడం జరిగినది...

# సమాజ సేవలో ముందుండాలి ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి

**వైద్య విద్యలో సీటు సాధించిన అక్షరకు ఘన సన్మానం**



**సూర్యాపేట అక్టోబర్ 03 (అఖండ బూమి న్యూస్ ):** సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ (ఎస్) మండల కేంద్రానికి చెందిన ప్రతిభావంతురాలు యాతాకుల అక్షర వైద్య విద్యలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో అక్షరను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ “అక్షర పట్టుదలతో సాధించిన విజయాన్ని అభినందిస్తున్నాను. భవిష్యత్తులో డాక్టర్గా ఎదిగి సమాజానికి, ముఖ్యంగా పేదలకు సేవ చేయాలి. తన సొంత గ్రామానికి, మండలానికి, జిల్లాకు మంచి పేరు తేవాలి” అని ఆకాంక్షించారు. యాతాకుల కుటుంబానికి చెందిన అక్షర, యాతాకుల మంగమ్మ మనుమరాలు కాగా, తెలంగాణ చిన్నపత్రికల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్%-%ఉపేంద్ర దంపతుల కుమార్తె. పట్టుదలతో కృషి చేస్తే సాధ్యం కానిది ఏదీ లేదని నిరూపిస్తూ, మల్లారెడ్డి వైద్య కళాశాలలో (సీఎంఆర్ఎం) ఎంబీబీఎస్ సీటు పొందింది. అక్షర ప్రతిభ ఎస్ఎస్సి లో 9.5 జీపీఏ,ఇంటర్మీడియట్లో 940 మార్కులు,నీట్లో 360 స్కోరు, జాతీయస్థాయిలో 2,92,382 ర్యాంకు ఎస్సి%-%2 కేటగిరీలో మెడికల్ సీటు సాధించిన అక్షర ను గ్రామస్తులు అభినందించారు.

# హైవేలపై క్యూఆర్ కోడ్ బోర్డులు...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 03 (అఖండ భూమి న్యూస్):** జాతీయ రహదారులపై ప్రయాణాన్ని మరింత సులభతరం చేసేందుకు ఎన్ హెచ్ ఏ ఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై హైవేల వెంట క్యూఆర్ కోడ్లతో కూడిన సమాచార బోర్డులను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ క్యూఆర్ కోడ్ను స్మార్ట్ఫోన్తో స్కాన్ చేయడం ద్వారా ప్రయాణికులు హైవే పెట్రోలింగ్, టోల్ మేనేజర్, ప్రాజెక్ట్మేనేజర్ వంటి అధికారుల ఫోన్ నంబర్లు, ఆసుపత్రులు, టాయిలెట్లు, పోలీస్ స్టేషన్లు, రెస్టారెంట్లు, పెట్రోల్ పంపుల వివరాలు సులభంగా పొందవచ్చని తెలిపింది

# వెల్మకన్నె అంగరంగ వైభవంగా శ్రీ దుర్గా మాత శోభయాత్రలు






**గట్టుప్పల్ అక్టోబర్ 03 (అఖండ భూమి న్యూస్):** గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామంలో శ్రీశ్రీశ్రీ దుర్గామాత ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 17వ వార్షికోత్సవం దుర్గమ్మ పూజలు అందుకుంటున్న. అమ్మవారి 11 రోజులు పూజలు అందుకుని ఈరోజు వెలమకన్న గ్రామంలో. దసరా పండుగకు వచ్చిన ఆడపడుచులు అక్క చెల్లెలు గ్రామ పెద్దలు చిన్నలు. దుర్గామాత శోభాయాత్ర అంగరంగ వైభవంగా. ప్రతి గల్లి గల్లి కి తిరుగుతూ అమ్మవారు దర్శనం ఇస్తూ. పూజలు చేస్తూ మంగళ హారతులు ఇస్తూ గ్రామ ప్రజలు సంతోషంగా భక్తిశ్రద్ధలతో కోలాటాలు ఆడుతూ భక్తి భజనలు చేస్తూ. అమ్మవారిని గంగమ్మ తల్లి ఒడిలోకి చేర్చడం దానికి. అంగరంగ వైభవంగా. దుర్గామాత ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్. కమిటీ సభ్యులు. చాలా ఆనందంగా పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు. గంగనబోయిన మహేష్. రావుల రాజు. రావుల శేఖర్. రావుల నాగరాజు. కందాల మల్లేష్. కందాల నవీన్. నెట్ శ్రీకాంత్. నెట్టు శివరాజు. కంపే రవి. కంపే శ్రీశైలం. మాలిగస్వామి. మరికొందరు కమిటీ సభ్యులు. అమ్మవారి పూజకు కృపులై. శోభయాత్ర నిర్వహించడం జరిగినది..

# గ్రామపంచాయతీ సిబ్బందికి బట్టలను అందజేసిన సంతోష్



**ఆలేరు అక్టోబర్ 3. (అఖండభూమి న్యూస్):** విజయదశమి పర్వదినం సందర్భంగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, గ్రామపంచాయతీ సిబ్బందికి గ్రామానికి చెందిన భీమగాని సంతోష్ గౌడ్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు భీమగాని సంతోష్ గౌడ్ బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సిబ్బందికి దుస్తులను అందజేయడం ఆనందంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో భీమగాని సంతోష్ యువసేన ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు...

# ముంచుకొస్తున్న మరో తుఫాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 03 (అఖండ భూమి న్యూస్):** ముంచుకొస్తున్న మరో తుఫాన్ ఈ ఏడాదిలో అరేబియా సముద్రంలో తొలి తుపాను ‘సైక్లోన్ శక్తి ముంచుకొస్తోంది’. ఈశాన్యంగా ద్వారకకు 240 కిమీ, పోర్బందర్ కు 270 కిమీ దూరంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారింది. ఇది గంటకు 12 కిమీ వేగంతో పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతోంది. 24 గంటల్లో తీవ్ర తుపానుగా మారవచ్చని సమాచారం. దీన్ని ‘సైక్లోన్ శక్తి’గా పిలుస్తున్నారు.

## టి హెచ్ ఆర్ కు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన క్యామ...




**ఆలేరు అక్టోబర్ 3.(అఖండభూమి న్యూస్):** విజయదశమి పర్వదినం సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును ఆయన నివాసంలో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి క్యామ మల్లేశం మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన తుంగతుర్తి నియోజకవర్గం లోని వెంపటి గ్రామానికి చెందిన హరీష్ యాదవ్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హరీష్ యాదవ్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

# ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసిన జిల్లా కలెక్టర్



**భువనగిరి అక్టోబర్ 3. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నగర మోగిన సందర్భంగా ఎన్నికల నియమావళి అమల్లో ఉన్న నేపథ్యంలో ప్రతి సోమవారం నాడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. జడ్పిటిసి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుల ఎన్నికల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గుర్తించి, సహకరించాలని కోరారు.

# ఆకలి సరిగ్గా అవడం లేదా..? అయితే ఈ చిట్కాలను పాటించండి.. మీ జీర్ణ వ్యవస్థ కూడా ఆరోగ్యంగా ఉంటుంది..!



జీర్ణ సమస్యలు అనేవి చాలా రకాలుగా ఉంటాయి. వాటల్లో ఆకలి లేకపోవడం అనే సమస్య కూడా ఒకటి. దీన్నే అనోరెక్సియా అంటారు. ఆకలి లేకపోవడానికి అనేక కారణాలు ఉంటాయి. కొందరికి ఈ సమస్య కొన్ని రోజుల పాటు తాత్కాలికంగా ఉంటుంది. తరువాత దానంతట అదే మాయమైపోతుంది. మళ్లీ ఎప్పటిలా ఆకలి వేస్తుంది. ఇక కొందరికి ఎల్లప్పుడూ ఈ సమస్య ఉంటుంది. ఏం తిందామన్నా తినబుద్ధి కావడం లేదని, అసలు ఆకలి కావడం లేదని అంటుంటారు. అయితే ఎవరికైనా సరే ఇలా గనక ఉంటే దాని వెనుక ఏదో బలమైన కారణం ఉండి ఉంటుందని, వారు ఏదో ఒక అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారని అర్థం చేసుకోవాలి. కనుక దానికి తగినట్లు చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో ఆకలి లేకపోవడం అనే సమస్య కూడా తగ్గుతుంది.

**కారణాలు..**

ఎవరికైనా ఆకలి సరిగ్గా అవడం లేదు అంటే అందుకు పలు కారణాలు ఉంటాయి. మందులను దీర్ఘకాలికంగా ఉపయోగించడం ఇందుకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. వైరల్ లేదా బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లకు చెందిన మందులను వాడడం లేదా జీర్ణ సమస్యలు, లివర్, కిడ్నీ వ్యాధులు, గుండె జబ్బులకు మెడిసిన్లను ఉపయోగించడం, హార్మోన్ సమస్యలు, థైరాయిడ్ ఉండడం, డయాబెటిస్ బారిన పడిన వారికి, గర్భిణీలకు ఆకలి సరిగ్గా ఉండదు. యాంటీ బయోటిక్స్, కీమోథెరపీ మందులు, యాంటీ డిప్రెసెంట్స్, పెయిన్ కిల్లర్స్ను అధికంగా వాడే వారికి కూడా ఆకలి అనిపించదు. తీవ్రమైన ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ వంటి మానసిక సమస్యలతో బాధపడుతున్నవారికి ఆకలి అవదు. వయస్సు మీద పడడం వల్ల కూడా ఆకలి తగ్గుతుంది. మెటబాలిజం మందగించడమే ఇందుకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు.

**చిట్కాలు..**

ఆకలి లేని వారు రోజూ భోజనానికి ముందు రెండు పూటలా ఒక టీస్పూన్ అల్లం రసాన్ని సేవిస్తుంటే ఫలితం ఉంటుంది. చిన్న అల్లం ముక్కను నోట్లో వేసుకుని కూడా నమిలి తినవచ్చు. దీని వల్ల వికారం తగ్గుతుంది. ఆకలి బాగా అవుతుంది. ఇతర జీర్ణ సమస్యల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. రోజూ రాత్రి పూట భోజనం అనంతరం చిన్న బెల్లం ముక్కను పొడిగా చేసి అందులో కాస్త మిరియాల పొడి కలిపి చప్పరిస్తుండాలి. దీని వల్ల కూడా ఆకలి సరిగ్గా అవుతుంది. ఆకలిని పెంచడంలో వాము గింజలు కూడా ఎంతగానో పనిచేస్తాయి.

# ఇటీవల మరణించిన కుటుంబానికి ఆర్థిక సాయం, మాజీ ఎంపీపీ..



**వలిగొండ అక్టోబర్ 03.( అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆరూరు గ్రామంలో ఇటీవల మరణించిన ఎర్రగుట్ట, తల్లి ఎర్ర కమలమ్మ మరణించడం జరిగింది, వారి కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేసిన మాజీ ఎంపీపీ చిట్టె డి జనార్దన్ రెడ్డి, మత్స్యగిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్, సింగల్ విండో డైరెక్టర్ ఆవులస్వామి, అరూరు గౌడ సంఘం అధ్యక్షుడు కళ్లెం బాలశంకర్, మరగొని శ్రీనివాస్ మారగోని శ్రీనివాస్ ఎర్ర శివ ఎర్ర శివ కళ్లెంఅంజయ్య, ఎర్ర రాములు, నల్ల రాములు, మాటూరు మొగులయ్య,, ఎర్ర నవీన్ పోల గాని సంపత్ రమేష్ మారగొని శ్రీను, ఎర్ర నరసింహ, ఆముదం గణేష్, ఎర్ర మచ్చ గిరి లోతుకుంట బాలరాజ్ ఎర్ర వెంకయ్య, బతిని కిష్టయ్య అంబాల రమేష్ ఎర్ర యాదయ్య ఎర్ర రమేష్ ఎర్ర దశరథ ఎర్ర నరసింహ పాండాల కుమార్ పాండాల సత్తి బత్తిని శంకరయ్య బత్తిని నరసింహ లోతుకుంట కేశవులు లోతుకుంట నరేష్ లోతుకుంట సురేష్ పాండాల సతీష్, తదితరులు పాల్గొన్నారు,

# విజయదశమి పండుగ సొంత గ్రామంలో జరుపుకున్న వేముల కుటుంబం



**బాల్కొండ నియోజకవర్గం అక్టోబర్ 03 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండల కేంద్రంలో గురువారం నాడు మాజీ మంత్రి బాల్కొండ శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి తన సొంత గ్రామంలో దసరా పండుగ కుటుంబీకులు తో కలిసి విజయదశమి పండుగ జరుపుకున్న ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి జిల్లా ప్రజలకు, బాల్కొండ నియోజకవర్గ ప్రజలందరికి విజయదశమి (దసరా) శుభాకాంక్షలుమాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి విజయానికి ప్రతీకగా, అన్యాయం పై గెలుపుకు సంకేతంగా విజయదశమిని జరుపుకుంటాము. ఈ సందర్భంగా ప్రతి కుటుంబం చేపట్టిన ప్రతి పనిలో విజయం సాధించాలని మీ కుటుంబాల్లో ఆనందాలు, సుఖశాంతులు వెల్లివిరియాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆకాక్షించారు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు అందరూ సుఖ సంతోషంతో ఉండాలని ఈ పండుగ అందరికీ మంచిగా జరగాలని ఆయన దుర్గమ్మ తల్లికి ప్రత్యేక పూజలు ప్రజల కోసం కోరుకున్నారు

# దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న : బొబ్బల వెంకట్-రామ్ (టామ్ రెడ్డి)



**చండూర్ అక్టోబర్ 03 (అఖండ భూమి న్యూస్):** చండూర్ మండలం దోనిపాముల గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను నేడు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ బొబ్బల వెంకట్ రామ్ రెడ్డి (టామ్ రెడ్డి) ఈ సందర్భంగా నవరాత్రి ఉత్సవాలకు సహకరించినందుకు కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించడమైనది..

# ప్రజలకు దసరా పర్వదిన శుభాకాంక్షలు టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి !!

**మునుగోడు నియోజకవర్గ ప్రతినిధి కురుపాటి గణేష్..**



**చండూర్ అక్టోబర్ 03 (అఖండ భూమి న్యూస్):** మిత్రులకు,శ్రేయోభిలాషులకు, ప్రజలందరికీ దసరా పర్వదిన శుభాకాంక్షలను టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్ రామ్ రెడ్డి (టామ్ రెడ్డి ప్రజలకు మంగళవారం ఓ ప్రకటన తెలిపారు. ఆ భగవంతుని దయతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలన్నారు. టిఆర్ ఫౌండేషన్ ద్వారా తన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ తన వంతు సహాయ సహకారాలను అందజేస్తునే ఉంటానన్నారు.

# మునుగోడు అభివృద్ధి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితోనే సాధ్యం !!

**అనంత చంద్రశేఖర్ గౌడ్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు**

**మునుగోడు నియోజకవర్గం ప్రతినిధి కురుపాటి గణేష్**




**చండూర్ అక్టోబర్ 03 (అఖండ భూమి న్యూస్):** మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారితోనే సాధ్యమని ఆయన అడుగుజాడల్లోనే తాను నడుస్తున్నానని కాంగ్రెస్ చండూరు పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్ అన్నారు. ప్రజలకు దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ మాట్లాడారు. భగవంతుని దయతో ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు చూపిన సేవ మార్గంలోనే తాను పయనిస్తూ ఆయన శిష్యుడిగా పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ.... ఆపద సాపద వచ్చినా సమస్యలు వచ్చినా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇలాకాలో అవినీతి అక్రమాలకు ఎంత తావు లేదన్నారు. ప్రజలకు ఇబ్బందులు ఉంటే నేరుగా ఎమ్మెల్యే గారిని కలవాలని సూచించారు.

# గుండ్రపల్లి అంగరంగా వైభవంగా విజయదశమి పండుగ వేడుకలు

**మునుగోడు నియోజకవర్గం ప్రతినిధి కురుపాటి గణేష్**

**చండూరు అక్టోబర్ 03 (అఖండ భూమి న్యూస్):** సంస్కృతి వైభవానికి ప్రతీక విజయ దశమి వేడుక. తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకల అనంతరం గురువారం చండూరు మండలం, గుండ్లపల్లి గ్రామంలో దసరా పండుగగా సంబురంగా జరుపుకొన్నారు. వివిధ ప్రాంతాల్లో ఉండే వారంతా పండుగకు తమ సొంతూళ్లకు రావడంతో గ్రామాలన్నీ సందడిగా కనిపించాయి. మరో వైపు పలు దేవాలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం శమీ వృక్షాన్ని పూజలు చేశారు. కుటుంబ సభ్యుల ఆత్మీయ ఆలింగనాలు, ఆశీర్వచనాలు, బంధుమిత్రుల అలయ్ బలయ్ అందరిలో ఆనందాలు నింపింది. పటాకులు కాల్చి, కేరింతలతో హోరెత్తించారు.

# ఘనంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవిందర్ పెండ్లి రోజు వేడుకలు



**సూర్యాపేట, అక్టోబర్ 03,(అఖండ బూమి న్యూస్):** తెలంగాణ మలిదశ ఉద్యమ నేత, పబ్లిక్ ప్రాసిక్యూటర్, లయన్స్ క్లబ్ సబ్యులు నాతి సవిందర్ పెండ్లి రోజు వేడుకలు లయన్స్ క్లబ్ ఆఫ్ స్పందన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుచ్చకాయ కట్ చేశారు. పలువురు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్పందన అధ్యక్షులు చేర్యాల వేణుగోపాల్, సెక్రటరీ రేశం రాజు, బ్రహ్మదేవర మధు కుమార్, సముద్రాల మనోహర్ బాబు, నీలా శ్రీనువాసు, సింగిరికొండ సుకుమార్, ఏపూరి శ్రవణ్ కుమార్, లక్ష్మీకాంత్ రెడ్డి, ఉన్నం సత్యనారాయణ, విడెం శ్రీనివాస్, డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్బుల ధరలకు రెక్కలు టీ పొడి కూడా

**8% వరకు పెంచిన ఎఫ్ఎంసీజీలు**

**పామాయిల్ ధరలు పెరగడం వల్లనే**




సబ్బుల ధరలకు రెక్కలొచ్చాయి. దేశంలో అతిపెద్ద ఎఫ్ఎంసీజీ సంస్థలు అన్ని రకాల సబ్బుల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించాయి. పామాయిల్ ధరలు ఇబ్బడిముబ్బడిగా పెరగడం వల్లనే వీటి ధరలను 7 శాతం నుంచి 8 శాతం వరకు పెంచాల్సి వచ్చిందని హెచ్‌యూఎల్, విప్రో సంస్థలు ప్రకటించాయి. సబ్బుల తయారీలో కీలక ముడి సరుకైన పామాయిల్ ధర అంతర్జాతీయ మార్కెట్లో భగ్గుమన్నది. దీంతో పడుతున్న అదనపు భారాన్ని తగ్గించుకోవడానికి సబ్బుల ధరలు పెంచకతప్పలేదని సంస్థలు పేర్కొన్నాయి. మార్జిన్లు తగ్గుముఖం పట్టడంతో వీటి ధరలను ప్రస్తుత త్రైమాసికంలో పెంచాల్సి ఉంటుందని గత త్రైమాసికపు ఆర్థిక ఫలితాలు సందర్భంగా ప్రకటించాయి కూడా. సబ్బుల తయారీలో కీలక ముడిసరుకైన పామాయిల్ ధరలు గడిచిన ఏడాదికాలంలో 30 శాతం వరకు పెరిగాయని విప్రో కన్స్యూమర్ కేర్ సీఈవో నీరజ్ ఖత్రియా తెలిపారు. మిగతా సంస్థలు కూడా తమ సబ్బుల ధరలను 7-8 శాతం వరకు పెంచుతాయని అనుకుంటున్నట్లు చెప్పారు. గడిచిన మూడు నెలల్లోనే పామాయిల్ ధరలు 35 శాతం నుంచి 40 శాతం వరకు పెరిగాయి. అంతర్జాతీయంగా ధరలు పెరగడంతోపాటు దిగుమతి సుంకం పెరగడం ఇందుకు కారణం. ప్రస్తుతం పది కిలోల పామాయిల్ ధర రూ.1,370గా ఉన్నది.

### టీ పొడి ధరలు కూడా..

టీ పొడి ధరలు కూడా పెంచాయి సంస్థలు. అస్థిర వాతావరణ పరిస్థితుల కారణంగా టీ ఉత్పత్తి గణనీయంగా పడిపోవడం వల్లనే ధరలు సవరించాల్సి వచ్చిందని హెచ్‌యూఎల్, టాటా కన్స్యూమర్ సంస్థలు ప్రకటించాయి. టీ పొడి ధరలను 25 శాతం నుంచి 30 శాతం వరకు సవరించినట్లు టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్ ఇప్పటికే ప్రకటించింది కూడా.

## విమానాల్లో బ్లాక్ ఫ్రైడే ఆఫర్లు

**20 శాతం వరకు ఎయిర్ ఇండియా ఆఫర్**

**రూ.1,199కే ఇండిగో ప్రారంభ టికెట్**




విమాన ప్రయాణికులను ఆకట్టుకోవడానికి పలు విమానయాన సంస్థలు ప్రత్యేకంగా 'బ్లాక్ ఫ్రైడే సేల్స్' ఆఫర్లను ప్రకటించాయి. దేశీయ విమానయాన దిగ్గజం ఇండిగోతోపాటు ఎయిర్ ఇండియా ఈ ప్రత్యేక ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చాయి. దీంట్లో ఇండిగో ఒకవైపు ప్రారంభ విమాన టికెట్ ధరను రూ.1,199గా నిర్ణయించింది. అంతర్జాతీయ రూట్‌లో రూ.5,199కే అందిస్తున్నది. ఈ ఆఫర్ కింద బుకింగ్ చేసుకున్న ప్రయాణికులు జనవరి 1 నుంచి మార్చి 31, 2025లోపు ఎప్పుడైనా ప్రయాణించవచ్చును. అలాగే ఎయిర్ ఇండియా విమాన టికెట్ల బేస్‌రేట్‌పై 20 శాతం వరకు తగ్గింపు ధరకు విక్రయిస్తుండగా..అంతర్జాతీయ రూట్లపై 12 శాతం తగ్గింపునిస్తున్నది. ఈ ఆఫర్ కింద బుకింగ్ చేసుకున్న ప్రయాణికులు జూన్ 30, 2025 లోపు ప్రయాణించాల్సి ఉంటుంది. భారత్ నుంచి ఆస్ట్రేలియా లేదా ఉత్తర అమెరికాల మధ్య మాత్రం అక్టోబర్ 30, 2025 లోపు ఎప్పుడైనా ప్రయాణించవచ్చును. ఎయిర్ ఇండియా వెబ్‌సైట్, మొబైల్ యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుందని, లిమిటెడ్ సీట్లు ఉండగా, తొలుత వచ్చిన వారికి మాత్రమే ఈ ఆఫర్ లభించనున్నదని పేర్కొంది. ఈ ఆఫర్లు డిసెంబర్ 2 వరకు అందుబాటులో ఉండనున్నాయి.

## రూపీ.. ఆల్‌టైమ్ లో

**ఒక్కరోజే 13 పైసలు పతనం**

**84.60 వద్దకు మారకపు విలువ క్షీణత**



డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ శుక్రవారం ఆల్‌టైమ్ కనిష్ఠానికి దిగజారింది. ఈ ఒక్కరోజే 13 పైసలు పడిపోయి మునుపెన్నడూ లేనివిధంగా భారతీయ కరెన్సీ 84.60 వద్దకు క్షీణించింది. దేశ జీడీపీ వృద్ధిరేటు దాదాపు రెండేండ్ల కనిష్ఠానికి పతనం కావడం.. విదేశీ మదుపరులు తమ పెట్టుబడులను అదేపనిగా ఉపసంహరించుకుంటుండటం ఓవరాల్ సెంటిమెంట్‌ను దెబ్బతీసిందని ఫారెక్స్ మార్కెట్ ట్రేడర్లు తాజా సరళిని విశ్లేషిస్తున్నారు. దీనికితోడు దేశంలోని దిగుమతిదారుల నుంచి డాలర్లకు పెరిగిన డిమాండ్ కూడా రూపీని బలహీనపర్చిందని చెప్తున్నారు. నిజానికి ఇటీవలికాలంలో డాలర్ ముందు రూపీ వెలవెలబోతూనే ఉన్నది. ఒక్కరోజే 10 పైసలకుపైగా క్షీణించిన సందర్భాలు అనేకం ఉన్నాయంటే కరెన్సీ మార్కెట్‌లో రూపాయి ఎదుర్కొంటున్న ఒత్తిడిని అర్థం చేసుకోవచ్చు. రూపాయి విలువ ఇలాగే పడిపోతే ఆ ప్రభావం.. ద్రవ్యోల్బణం, వడ్డీరేట్లు, జీడీపీలపై గట్టిగానే పడవచ్చని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### కోలుకున్న స్టాక్ మార్కెట్లు

భారీ నష్టాల నుంచి దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం కోలుకున్నాయి. బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 759.05 పాయింట్లు లేదా 0.96 శాతం ఎగిసి 79,802.79 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలో 880.16 పాయింట్లు పెరగడం గమనార్హం. ఇక ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ కూడా 216.95 పాయింట్లు లేదా 0.91 శాతం ఎగబాకి 24వేల స్థాయికి ఎగువన 24,131.10 వద్ద నిలిచింది. భారతీ ఎయిర్‌టెల్, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, అదానీ పోర్ట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. రంగాలవారీగా హెల్త్‌కేర్, టెలీకమ్యూనికేషన్స్, ఎనర్జీ, టెక్నాలజీ షేర్లు రాణించాయి. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ 0.76 శాతం, మిడ్‌క్యాప్ 0.31 శాతం మేర పుంజుకున్నాయి. గురువారం సెన్సెక్స్ 1,190, నిఫ్టీ 361 పాయింట్లు నష్టపోయిన విషయం తెలిసిందే.

# వృద్ధికి బీటలు రెండేండ్ల కనిష్ఠానికి జీడీపీ పతనం

**జూలై-సెప్టెంబర్‌లో 5.4 శాతమే**

**తయారీ, గనుల రంగాలు పేలవం**

**వినిమయ శక్తి బలహీనం**




దేశ ఆర్థిక వృద్ధిరేటు దాదాపు రెండేండ్ల కనిష్ఠానికి దిగజారింది. శుక్రవారం విడుదలైన జాతీయ గణాంక కార్యాలయం (ఎన్ఎస్‌వో) వివరాల ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) రెండో త్రైమాసికం (జూలై-సెప్టెంబర్)లో జీడీపీ 5.4 శాతానికే పరిమితమైంది. 2022-23 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికం (అక్టోబర్-డిసెంబర్)లో 4.3 శాతంగా నమోదైంది. మళ్లీ ఆ దరిదాపుల్లో వృద్ధి గణాంకాలుండటం ఇప్పుడే. కాగా, తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో ఇది 6.7 శాతంగా ఉంటే.. గత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో 8.1 శాతంగా ఉండటం గమనార్హం. దీంతో కాలం గడుస్తున్నకొద్దీ వృద్ధిరేటు అంతకంతకూ పడిపోతున్న సంకేతాలే కనిపిస్తున్నాయి.

### తయారీ, గనులు నిరాశాజనకం..

తయారీ, గనుల రంగాల పనితీరు నిరాశాజనకంగా ఉన్నట్టు తాజా గణాంకాల్లో తేలింది. తయారీ రంగ కార్యకలాపాలు 2.2 శాతానికి, గనుల రంగంలో ఉత్పాదకతైతే 0.01 శాతానికి క్షీణించాయి. ఏడాది క్రితం ఇవి వరుసగా 14.3 శాతంగా, 11.1 శాతంగా ఉండటం విశేషం. రియల్టీ తదితర రంగాల్లో వృద్ధి పెరిగినా అది స్వల్పమే. ఇక వినియోగదారుల కొనుగోలు శక్తి సైతం పడిపోయినట్టు స్పష్టమవుతున్నది. ఈ ఏప్రిల్-జూన్‌లో 7.4 శాతంగా ఉంటే, జూలై-సెప్టెంబర్‌లో 6 శాతంగానే ఉన్నది. దేశ జీడీపీ బలంగా ఉండాలంటే మార్కెట్‌లో డిమాండ్ ముఖ్యం. కానీ వినిమయ శక్తి తగ్గిపోతే డిమాండ్ కూడా ఉండదు.

### బేస్ ఇయర్ మార్పు!

జీడీపీ కంప్యూటేషన్ కోసం బేస్ ఇయర్‌ను 2022-23కు మార్చాలని కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు యోచిస్తున్నది. అంతా కుదిరితే 2026 ఫిబ్రవరి నుంచి ఇది అమల్లోకి రావచ్చంటున్నారు. బేస్ ఇయర్ మారితేనే దేశ ఆర్థిక వ్యవస్థ ప్రగతికి సంబంధించి కచ్చితమైన సమాచారం వస్తుందని ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. కాగా, ప్రస్తుతం 2011-12 బేస్ ఇయర్‌గా ఉన్నది. ఈ సంవత్సరంలోని ధరల ఆధారంగానే వృద్ధిరేటును లెక్కిస్తున్నారు. గతంలో ఇది 2004-05గా ఉండేది. ఇదిలావుంటే వచ్చే జనవరి నుంచి నెలనెలా పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే అంచనాలుంటాయని కేంద్ర గణాంకాలు, ప్రణాళిక అమలు మంత్రిత్వ శాఖ కార్యదర్శి సౌరభ్ గార్గ్ తెలిపారు. కాగా, ఈ ఆర్థిక సంవత్సరానికిగాను అక్టోబర్ నెల ముగిసే నాటికి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక లోటు పూర్తి ఏడాదికాల లక్ష్యంలో 46.5 శాతంగా నమోదైంది. ప్రభుత్వ ఆదాయ-వ్యయాల మధ్య వ్యత్యాసాన్నే ఆర్థిక లోటుగా పరిగణిస్తారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం దీన్ని రూ.16,13,312 కోట్లకు కట్టడి చేయాలని మోదీ సర్కారు లక్ష్యంగా పెట్టుకున్నది. అయితే తొలి ఏడు నెలల్లో రూ.7,50,824 కోట్లకు వచ్చింది. రెండో త్రైమాసికంలో దేశ జీడీపీ వృద్ధిరేటు 5.4 శాతానికి క్షీణించడం అసంతృప్తికరమే. అయినప్పటికీ మొత్తం ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న 6.5 శాతం లక్ష్య సాధనకు వచ్చిన ముప్పేమీ లేదు. వీ అనంత నాగేశ్వరన్, కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు జూలై-సెప్టెంబర్‌లో జీడీపీ వృద్ధిరేటు ఊహించినదానికంటే బాగా తగ్గిపోయింది. కీలక రంగాల్లో నిస్తేజం కనిపించింది. తయారీ, గనుల రంగాల్లో ఉత్పాదకత రేటు మరీ దారుణంగా నమోదైంది.

**అదితి నాయర్, ఐసీఆర్ఏ ప్రధాన ఆర్థికవేత్త**

### మెప్పించని మౌలికం

బొగ్గు, ఎరువులు, ఉక్కు, సిమెంట్, విద్యుత్తు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తుల రంగాల్లో ఉమ్మడి వృద్ధిరేటు ఈ ఏడాది అక్టోబర్ నెలలో క్షీణించింది. 3.1 శాతంగానే ఉన్నట్టు తాజా అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. గత ఏడాది అక్టోబర్‌లో ఈ 8 కీలక రంగాల ఉత్పాదకతలో వృద్ధిరేటు 12.7 శాతంగా నమోదు కావడం గమనార్హం. ముడి చమురు, సహజ వాయువు ఉత్పత్తి క్షీణించినట్టు స్పష్టమైంది. కాగా, ఈ ఏప్రిల్-అక్టోబర్ మధ్య ఈ రంగాల వృద్ధిరేటు 4.1 శాతం వద్దే ఆగిపోయింది. నిరుడు ఇదే వ్యవధిలో 8.8 శాతంగా ఉన్నది. దేశ పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ)లో ఈ 8 రంగాల వాటా 40.27 శాతంగా ఉండగా, వీటి పనితీరు ఐఐపీని గట్టిగానే ప్రభావితం చేస్తుంది.

# ఉబర్ క్యాబ్‌లలో ప్రయాణం మరింత చౌక మెంబర్‌షిప్‌తో ప్రయోజనాలెన్నో..!





ప్రముఖ క్యాబ్ సర్వీసు సంస్థ ఉబర్ కు దేశంలో మంచి ఆదరణ ఉంది. దీని ద్వారా పలు నగరాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయి. వివిధ పనులపై నగరానికి వచ్చే వారితో పాటు స్థానికులు కూడా ఈ సేవలను వినియోగించుకుంటున్నారు. వేగంగా, సురక్షితం ప్రయాణం చేయాలనుకునే వారికి ఉబర్ క్యాబ్ ఎంతో బాగుంటుంది. ఉబర్ యాప్ లో మీరు ఉన్న ప్రదేశం, మీరు వెళ్లాల్సిన చోటును నమోదు చేస్తే చాలు. నిమిషాల్లో క్యాబ్ మీ ముందు ఉంటుంది. చార్జీల వివరాలు, డ్రైవర్ సమాచారం అంతా తెలుస్తుంది. బేరం ఆడాల్సిన పనిలేకుండా చాలా తొందరగా గమ్యస్థానానికి చేరుకోవచ్చు. ఈ నేపథ్యంలో ఉబర్ తన ప్రయాణికులకు మరిన్ని ప్రయోజనాలు కల్పించడానికి ఉబర్ వన్ అనే మెంబర్ షిప్ ప్రోగ్రామ్ ను ప్రవేశపెట్టింది. ఉబర్ కంపెనీ తన మెంబర్ షిప్ ప్రోగ్రామ్ అయిన ఉబర్ వన్ ను దేశంలో ఇటీవల ప్రారంభించింది. దేశ వ్యాప్తంగా మిలియన్ల మంది రైడర్లకు పొదుపు ప్రయోజనాలు కల్పించడమే దీని ప్రధాన లక్ష్యం. మెంబర్ షిప్ లో భాగంగా రెండు ప్లాన్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. నెలకు రూ.149 లేదా ఏడాదికి రూ.1499 చెల్లించి వీటిని తీసుకోవచ్చు. ఉబర్ వన్ మెంబర్ షిప్ తీసుకున్నవారు ఆ సంస్థ క్రెడిట్స్ కు అనుమతి పొందుతారు. ఒక ట్రిప్పుకు గరిష్టంగా రూ.150 వరకూ అందుతుంది. దీనితో పాటు జొమాటో గోల్డ్ కు మూడు నెలల కాంప్లిమెంటరీ సభ్యత్వం లభిస్తుంది. తరచూ ప్రయాణాలు చేసే వారికి, ఫుడ్ డెలివరీ సేవలను ఎక్కువగా ఉపయోగించుకునే వారికి ఈ ఆఫర్ చాలా ఉపయోగంగా ఉంటుంది. ఉబర్ గో, ప్రీమియర్, ఎక్స్ ఎల్, రిజర్వ్, ఆటో, మోటో, ఇంటర్ సిటీ, రెంటల్, షటిల్ తదితర అన్ని రైడ్ ల ఎంపికలు మెంబర్ షిప్ ప్రోగ్రామ్ లో అందుబాటులో ఉంటాయి. ఉబర్ వన్ మెంబర్ షిప్ తో కస్టమర్లకు అనేక ప్రయోజనాలు లభిస్తాయి. ఫోర్, త్రీ, టూ వీలర్ రైడ్ లపై పదిశాతం వరకూ తగ్గింపు లభిస్తుంది. అలాగే మీకు ప్రాధాన్యం కలిగిన కస్టమర్ గుర్తింపు లభిస్తుంది. అత్యధిక రైటింగ్ ఉన్న డ్రైవర్లు అందుబాటులోకి వస్తారు. ఎలాంటి ఆందోళన లేకుండా సురక్షితంగా ప్రయాణం చేయడంతో పాటు ఖర్చులను పొదుపు చేసుకునే అవకాశం లభిస్తుంది. ఇది మన దేశంలో కొత్తగా ప్రారంభించినప్పటికీ కెనడా, అమెరికాలో ఇప్పటికే అమల్లో ఉంది. దేశంలో రైడ్ హెయిలింగ్ సర్వీస్ కు క్రమంగా ఆదరణ పెరుగుతోంది. ఈ రంగంలో ఉన్న ఉబర్, ర్యాపిడో తదితర సంస్థల మధ్య పోటీ పెరుగుతోంది. దీంతో ఉబర్ తమ కస్టమర్లకు అనేక ప్రయోజనాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటోంది. సురక్షిత ప్రయాణం, భద్రత అందించేందుకు ఫీచర్లను తీసుకువచ్చింది. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడేలా ఎస్ వోఎస్ ఇంటిగ్రేషన్, పిలియన్ రైడర్ల కోసం హెల్మెట్ సెల్ఫీ, మహిళా డ్రైవర్ల కోసం మహిళా రైడర్ ఫీచర్లు ప్రవేశపెట్టింది.

## కొన్ని గంటల్లో 73 వేల కోట్లు రాబట్టి రికార్డు సృష్టించిన గౌతమ్ ఆదానీ

బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ డేటా ప్రకారం, గౌతమ్ అదానీ మొత్తం నికర విలువ %వి%75.5 బిలియన్లకు చేరుకుంది. ఈ పెరుగుదల తర్వాత,గౌతమ్ అదానీ మరోసారి ప్రపంచంలోని టాప్ 20 బిలియనీర్‌లలోకి వచ్చారు. ఒక వైపు, శుక్రవారం ఎలోన్ మస్క్, జెఫ్ బెజోస్, లారీ ఎలిసన్, మైఖేల్ డెల్ సంపదలో క్షీణత కనిపించింది. మరోవైపు అమెరికాలో కొనసాగుతున్న అక్రమాస్తుల మధ్య గౌతమ్ అదానీ బిలియనీర్ల ప్రపంచంలో కలకలం సృష్టించాడు. శుక్రవారం అదానీ గ్రూప్ కంపెనీల షేర్లలో పెరుగుదల కారణంగా, గౌతమ్ అదానీ సంపద రూ.73 వేల కోట్లు రాబట్టారు. ఆ తర్వాత అతను మరోసారి ప్రపంచంలోని టాప్ 20 బిలియనీర్ల జాబితాలోకి వచ్చాడు. గౌతమ్ అదానీ సంపదలో ఎంత పెరుగుదల కనిపించిందో చూద్దాం.

**గౌతమ్ అదానీ నికర విలువలో పెరుగుదల:** బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ డేటా ప్రకారం.. గౌతమ్ అదానీ సంపద ప్రపంచంలోని 500 బిలియనీర్లలో అత్యధికంగా పెరిగింది. డేటా ప్రకారం.. గౌతమ్ అదానీ సంపదలో 8.64 బిలియన్ డాలర్లు పెరిగాయి. అంటే గౌతమ్ అదానీ నికర విలువ రూ.73 వేల కోట్లకు పైగా పెరిగింది. గత కొన్ని రోజులుగా అతని నికర విలువలో భారీ క్షీణత ఉంది. నవంబర్ 21 నుండి నవంబర్ 28 వరకు గౌతమ్ అదానీ నికర విలువలో %వి% 18.7 బిలియన్ల క్షీణత ఉంది. నవంబర్ 28న గౌతమ్ అదానీ నికర విలువ 66.8 బిలియన్ డాలర్లకు చేరుకుంది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ డేటా ప్రకారం, గౌతమ్ అదానీ మొత్తం నికర విలువ %వి%75.5 బిలియన్లకు చేరుకుంది. ఈ పెరుగుదల తర్వాత,గౌతమ్ అదానీ మరోసారి ప్రపంచంలోని టాప్ 20 బిలియనీర్‌లలోకి వచ్చారు. అయితే, ప్రస్తుత సంవత్సరంలో అతని సంపద 8.83 బిలియన్ డాలర్లు క్షీణించింది. నవంబర్ 6న గౌతమ్ అదానీ నికర విలువ 97.2 బిలియన్ డాలర్లు. ఇందులో ఇప్పటి వరకు 21.7 బిలియన్ డాలర్ల క్షీణత కనిపించింది. జూన్ 3న గౌతమ్ అదానీ మొత్తం నికర విలువ 122 బిలియన్ డాలర్లు. ఇందులో ఇప్పటి వరకు 46.5 బిలియన్ డాలర్ల క్షీణత కనిపించింది.

### సంపద ఎందుకు పెరిగింది?



అదానీ గ్రూప్ స్టాక్ మార్కెట్‌లో లిస్టయిన 11 కంపెనీల్లో 9 కంపెనీల షేర్లు శుక్రవారం వృద్ధిని నమోదు చేశాయి. బీఎస్ఈలో అదానీ గ్రీన్ ఎనర్జీ వాటా 21.72 శాతం అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 15.56 శాతం, అంబుజా సిమెంట్స్ 3.73 శాతం, అదానీ పోర్ట్స్ 1.94 అదానీ, ఏసీసీ 1.59 శాతం, అదానీ టోటల్ గ్యాస్ 1.03 శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 1.02 శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 1.02 శాతం. 0.05 శాతం పెరిగింది. అయితే, అదానీ పవర్ షేర్లు 1.01 శాతం క్షీణించగా, సంఘీ ఇండస్ట్రీస్ షేర్లు 0.45 శాతం క్షీణించాయి. ఇక బిఎస్ఇ సెన్సెక్స్ 759.05 పాయింట్ల లాభంతో 79,802.79 వద్ద, ఎన్ఎస్ఇ నిఫ్టీ 216.95 పాయింట్ల లాభంతో 24,131 వద్ద ముగిసింది.

## తగ్గినట్లే తగ్గి మళ్లీ పరుగులు పెడుతున్న బంగారం, వెండి ధరలు..!



24 క్యారెట్ల బంగారాన్ని స్వచ్ఛమైనదిగా పరిగణిస్తారు. స్వచ్ఛమైన బంగారం లేదా 24 క్యారెట్ బంగారం 99.9 శాతం స్వచ్ఛతను సూచిస్తుంది. అలాగే దానిలో ఏ ఇతర లోహాన్ని కలపరు. 24 క్యారెట్ల బంగారాన్ని బంగారు నాణేలు, కడ్డీల తయారీకి ఉపయోగిస్తారు. బంగారం కోసం. బంగారం ధరలు తగ్గినట్లే తగ్గి.. మళ్లీ పరుగులు పెడుతున్నాయి. గత నాలుదైదు రోజులుగా తగ్గుముఖం పడుతున్న పసిడి ధరలు.. మళ్లీ ఎగబాకుతున్నాయి. ఒక రోజు తగ్గితే మరో పెరుగుతున్నాయి. ధరలు ఎంత పెరిగినా బంగారం షాపులు మహిళలతో కిటకిటలాడుతుంటాయి. పెళ్లిళ్లు, ఇతర శుభ కార్యక్రమాలలో కొనుగోలుదారులతో షాపులు బిజీగా ఉంటాయి. తాజాగా నవంబర్ 30న దేశంలో బంగారం, వెండి ధరలు పెరిగాయి. దేశీయంగా పరిశీలిస్తే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.71,610 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.78,120 ఉంది. ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. ఇక బంగారం బాటలో వెండి పయనిస్తోంది. వెండి ధర కూడా పెరిగింది. ప్రస్తుతం కిలో సిల్వర్ రేటు రూ.91,600 ఉంది.

### 24 క్యారెట్ల బంగారం

24 క్యారెట్ల బంగారాన్ని స్వచ్ఛమైనదిగా పరిగణిస్తారు. స్వచ్ఛమైన బంగారం లేదా 24 క్యారెట్ బంగారం 99.9 శాతం స్వచ్ఛతను సూచిస్తుంది. అలాగే దానిలో ఏ ఇతర లోహాన్ని కలపరు. 24 క్యారెట్ల బంగారాన్ని బంగారు నాణేలు, కడ్డీల తయారీకి ఉపయోగిస్తారు. బంగారం కోసం ఇతర విభిన్న స్వచ్ఛతలు ఉన్నాయి. వీటిని 24 క్యారెట్‌లతో పోల్చి కొలుస్తారు.

### 22 క్యారెట్ల బంగారం

ఆభరణాల తయారీకి 22 క్యారెట్ల బంగారం మంచిది. ఇది 22 భాగాలు బంగారం, రెండు భాగాలు వెండి, నికెల్ లేదా ఏదైనా ఇతర లోహం. ఇతర లోహాలను కలపడం ద్వారా బంగారం గట్టిపడుతుంది. అలాగే ఆభరణాలకు అనుకూలంగా ఉంటుంది. 22 క్యారెట్ల బంగారం 91.67 శాతం స్వచ్ఛతను సూచిస్తుంది.

